
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 10, మే, 2023 16 పేజీలు







## ఇంటర్మీడియట్ ఫలితాల్లో షైన్ ప్రభంజనం




2 లో..


## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



తీరా ఫలితాలు వచ్చిన తర్వాత ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణత

ఇంటర్ ఫలితాల్లో కృష్ణ 1000 మార్కులకు గాను 892 మార్కులు


వివరాలు మెయిన్‌లో


## నా కూతురు భూములను ఎక్కడా కబ్జా చేయలేదు




వివరాలు మెయిన్‌లో


కావాలనే బదనాం చేస్తున్నారు

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి




# ఇంటర్మీడియట్ ఫలితాల్లో షైన్ ప్రభంజనం



ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఎమ్‌పిసి, బిపిసిలో మొదటి ర్యాంకు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలను అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్‌యాదవ్, డైరెక్టర్లు పి.రాజేంద్రకుమార్, మూగల రమ, షైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ డైరెక్టర్ జె.శ్రీనివాస్, ఐఐటి కోఆర్డినేటర్ మూగల రమేష్‌యాదవ్‌లు సంయుక్తంగా తెలియజేశారు. మంగళవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో షైన్ జూనియర్ కాలేజి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి ఇంటర్మీడియట్ విద్యలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్ అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్, ప్రణాళిక ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్ర స్థాయిలో బిపిసి మొదటి సంవత్సరంలో మొదటి ర్యాంకు సాధించిన టి.హేమప్రియ, 437, ఆర్ వైష్ణవి 437, ఎంపిసి మొదటి సంవత్సరం మొదటి ర్యాంకు సాధించిన ఎమ్. అక్షయ 467, తుత్తురు విజయ్ 466, వి.సరయు 466 మార్కులు పి.మనోజ్‌కుమార్ 466 మార్కులు ఎంపిసి రెండవ సంవత్సరంలో 970 మార్కుల పైన 35 మంది విద్యార్థులు బిపిసిలో 970 మార్కులపైన 28 మంది విద్యార్థులు అలాగే మొదటి సంవత్సరం ఎంపిసిలో 460 మార్కుల పైన 58 మంది విద్యార్థులు బిపిసిలో 430 మార్కుల పైన 38 మంది విద్యార్థులు సాధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల కళాశాల ప్రిన్సిపాల్ మారబోయిన రాజుగౌడ్, కొత్తకొండ శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ని పడగొడతాం

### - ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను నిలబెడతాం

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం, మే 9 - ప్రభాతవార్త:



తెలంగాణ కోసం ఉధృతంగా పోరాటం జరుగుతున్న తరుణంలో బీఎస్పీ జాతీయ పార్టీగా మద్దతు తెలిపిందని, పార్లమెంట్‌లో కూడా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని మద్దతు తెలిపిన మొట్టమొదటి పార్టీ బీఎస్పీ అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ గుర్తు చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ భరోసా మహాసభతో మే ఏడో తేదీన బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి తెలంగాణలో ఎన్నికల శంఖారావాన్ని పూరించారన్నారు. మాజీ సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించడం ద్వారా యావత్ తెలంగాణలోని బీఎస్పీ శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని నింపినట్లు అయిందన్నారు. మాయావతి సూచనలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణలో బీఎస్పీ జెండాను ఎగురవేసి తీరుతామని స్పష్టం చేశారు. ఎన్నికలకు ఇప్పటి నుంచే ప్రతీ ఒకనకరూ ఒక సైనికుల్లా సన్నద్ధమవ్వాలని అన్నారు. రానున్న ఆరు నెలల కాలం ఎంతో విలువైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, సాయి, మాలోత్ వీరు నాయక్, తాటిపాముల హరికృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గానుగపాడుపంచాయతీలో కంటివెలుగు శిబిరం ప్రారంభం

చంద్రుగొండ, మే 9 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గానుగపాడు గ్రామ పంచాయతీలో ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పేదల కళ్లల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ వాసం శివజ్యోతి అన్నారు. ఎంపీటీసీ భూక్యా రాజీ, సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు, వార్డు మెంబర్లు తోటకూరి చిట్టిబాబు, ఇంజం అప్పారావు, పోతిని రాములు, ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వృద్ధులు, వికలాంగులు, కంటి సమస్యలు ఉన్న వారు గ్రామ ప్రజలు, కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి వైద్యులు రఘునందన సాయిబాబు, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, చంద్రకళ, ఆప్తామెట్రిక్ రేఖన, డీఈవో నీలిమ, సక్కుబాయి, సబిహా టన్వీన్, ఆశాలు పాల్గొన్నారు.

## హమాలీ కూలీల సంక్షేమం కోసం పాటుపడాలి

కొత్తగూడెం లీగల్, మే 9 - ప్రభాతవార్త:

హమాలీ కూలీలకు కనీస వేతనాన్ని అమలు చేయడంతో పాటు వారి సంక్షేమం కోసం పాటుపడాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం ఆధ్వర్యంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతీ హమాలీ కార్మికుడు ఇన్సూరెన్స్‌ను, ఇ శ్రమ్ కార్డును తీసుకోవాలని అన్నారు. అత్యధిక బరువుతో ఉన్న బస్తాలను హమాలీ కూలీలు సంచుల్లో నింపి లోడ్ చేయడం వల్ల శారీరకంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారని, శారీరక శ్రమ చేసే హమాలీ కూలీలు 8 గంటల మించి పని చేయరాదని అన్నారు. ఈ సందర్భంగా పెద్దబజార్‌లో పనిచేసే హమాలీ కార్మికులకు విశ్రాంతి తీసుకోవడానికి, మంచి నీటి వసతి కల్పించాలని న్యాయమూర్తిని కోరారు. మున్సిపల్ కమిషనర్‌ను సమస్యను పరిష్కరించి మంచినీటి, విశ్రాంతి ప్రదేశాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, కాసాని రమేష్, పురుషోత్తంరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నిరంజన్‌రావు, సీఐ అబ్బయ్య, జ్యోతి విశ్వకర్మ, నాగస్రవంతి, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను బెదిరించడం సరికాదు

పాల్వంచ, మే 9 - ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న జూనియర్ పచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడటం సరైంది కాదని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల క్రితం నియామకాలు చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తానని గతంలో హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వారి న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న కార్యదర్శులను ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరింపులకు గురి చేస్తూ వారిని అవమానానికి పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం నిధులు, నియామకాలు పేరుతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు వారి పట్ల నిర్లక్ష్యం వ్యవహరించడం సరికాదని అన్నారు. వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఇంటర్ ఫలితాలల్లో రెజోనెన్స్ ప్రభంజనం

ఖమ్మం విద్యా విభాగం, మే 09, ప్రభాతవార్త:

ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరానికి గాను మంగళవారం తెలంగాణ ప్రభుత్వం వెల్లడించిన ఫలితాలల్లో స్టేట్ ఫస్ట్, సెకండ్, థర్డ్ ర్యాంకులతో రెజోనెన్స్ విద్యార్థినీ, విద్యార్థులు మొదటి పది స్థానాలలో నిలిచారని రెజోనెన్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు ఆర్.వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావులు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో పి. నందిని 467/ 470, ఎన్. లక్ష్మీ ప్రసన్న 466/ 467, కె. నిహారిక 466/ 470, జి.చంద్రశేఖర్ 465/ 470, పి. సాయితేజ 465/ 470, వి. విఘ్నేష్ 465/ 470, ఎం. హైమావతి 464/ 470, జి.సింధు 464/ 70 మార్కులు తదితం 203 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో ఎండి. పర్వీన్‌భేగం 430/440, వాసు శ్రీహిత 426/ 440, లిఖిత 425/ 440, రేణుక 423/ 440, పి. కీర్తన 422/ 440 కాగా, 400 మార్కులు సాధించిన విద్యార్థులు 70 మంది సాధించారని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం.పిసీ విభాగంలో పి.సాయిలక్ష్మీ 992/ 1000 ,డి. వైష్ణవి 991/ 1000, బి. మౌళిక 991/ 1000, వై. భార్గవి 989/ 1000, ఎం.మేఘన 987 / 1000 తదిరత 950 మార్కులు సాధించిన విద్యార్థులు 90 మందికి పైగా ఉండటం విశేషమన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో ఎండి. నాజియ 989/1000, ఆర్. జాహ్నవి 983/1000, ఎ. సాయి 980/1000, తదితర 950 మార్కులు సాధించిన విద్యార్థులు 21 మంది ఉన్నారని కళాశాల డైరెక్టర్లు ఆర్.వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావులు తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి మరియు అధ్యాపక బృంధం అభినందనలు తెలిపారు.





## సురక్షిత మంచినీటి కేంద్రం ప్రారంభం

సుజాతనగర్, మే 9 - ప్రభాతవార్త:

నవలిమిటెడ్ ఆధ్వర్యంలో మండలంలోని నిమ్మలగూడెంలో సురక్షిత మంచినీటి కేంద్రాన్ని ప్రారంభించారు. నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా మండలంలోని నిమ్మలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన 24వ సురక్షిత మంచినీటి కేంద్రాన్ని జెడ్పీ సీఈవో విద్యాలత ప్రారంభించారు. సురక్షితమైన మంచినీరు అందుబాటులో లేకపోవడం కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఈ సమస్యను గుర్తించి నిమ్మలగూడెం గ్రామ ప్రజలకు సురక్షితమైన నీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు నవ లిమిటెడ్ కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి, సర్పంచ్ బండి రమేష్, ఎంపీటీసీ గణేష్, జీఎం శ్రీనివాసరావు, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ శ్యాంసుందర్, సీఎస్ఆర్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జేపీఎస్, ఓపీఎస్ దీక్షకు మద్దతు తెలిపిన దివ్యాంగ జేఏసీ

కొత్తగూడెం టౌన్, మే 9 – ప్రభాతవార్త:

నాలుగేళ్ల సర్వీస్ పూర్తి చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో గత 12 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం వారి హక్కులకై దీక్ష చేస్తుంటే ప్రభుత్వం అణిచివేయడం దారుణమని ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని టీవీపీఎస్ అధ్యక్షుడు గుండవనేని సతీష్ అన్నారు. అగ్రిమెంట్ కన్నా మరో అదనంగా మరో ఏడాది కాలం గత నెల 11 నాటికి మొత్తంగా నాలుగేళ్ల సర్వీస్ పూరిసత చేసినా కార్యదర్శులను రెగ్యులర్ చేయకపోవడం సమంజసం కాదని అన్నారు. జిల్లా కలెక్టర్ వద్ద శాంతియుతంగా

# విద్యుత్‌షాక్‌తో రైతుమృతి

రఘునాథపల్లి, మే9 ప్రభాతవార్త : విద్యుత్‌షాక్‌తో రైతుమృతి చెందిన సంఘటన మండలంలోని గోవర్ధనగిరిలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గ్రామానికిచెందిన దుస్సా యాదగిరి(58) వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. రోజువారి దిన చర్యలో భాగంగా వ్యవసాయ బావివద్ద పనులు చేసుకుని పశువులను కట్టివేసేందుకు భూమిలోకి గడ్డపారను దించడంతో అదే క్రమంలో భూమిలో ఉన్న బోరుబావి కేబుల్ వైరు గడ్డపారకు తాకడంతో విద్యుదాఘాతంతో యాదగిరి మృతిచెందాడు. మృతుడికి భార్య వసంత, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.



# రెండో రోజు కొనసాగుతున్న రమణక్కపేట బొడ్రాయి ఉత్సవాలు

### -గ్రామదేవతల విగ్రహాల ఊరేగింపు
### -ఊరేగింపులో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

మంగపేట రూరల్ ప్రభాతవార్త: ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేట మే 8 నుండి 12 వరకు జరిగే మహా దైవ కార్యక్రమం బొడ్రాయి మహోత్సవాలు మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంను ఉమ్మడి వరంగల్ జిల్లా చింతె నెక్కొండ గ్రామంకు చెందిన శాతధిక ప్రతిష్ట అఘోర ఉపాసకులు సిద్ధాంతి సంజీవకుమార స్వామి అధ్వర్యంలో వారి శిష్య బృందం ఉదయం సుప్రభాత సేవా, గణపతి పూజ, పుణ్యవచనం, ఉప వేదికల అవాహానం, సర్వతో భద్ర మండల అవాహానం, హోమ కార్యక్రమం, క్షిరాది వాసం, ఒషది స్నానము, మహా నివేదన, మంత్ర పుష్పంను, సాయంత్రం స్వస్తి గ్రామోత్స వం,



వీర ఖడ్గ విన్యాసాలు, సర్వ దేవతల హావనం, లక్ష్మి దుర్గ దేవి సూక్త హావనములు, మహా నివేదన, మంత్ర పుష్పం, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. బొడ్రాయి రెండో రోజు కార్యక్రమంకు ములుగు ఎమ్మెల్యే సీతక్క విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. బొడ్రాయి కార్యక్రమంకు వచ్చిన సీతక్కకు శాతధిక ప్రతిష్ట అఘోర ఉపాసకులు సిద్ధాంతి సంజీవ కుమారస్వామి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్‌సాగుతో అధిక లాభాలు



ఖానాపురం, మే 9, ప్రభాతవార్త : ఆయిల్‌ఫామ్‌సాగుతో రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఖానాపురం మండలంలోని రైతువేదికలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫామ్‌సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ సాగు చేసే విధానం, చీడపీడలు, సాగు చేయడం ద్వారా రైతులకు కలిగే లాభాలు తదితర అంశాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, సర్పంచ్ శాఖమూరి చిరంజీవి, ఎంపిటిసి బోడ భారతి, రైతు బందు జిల్లా సమితి పూర్ణచందర్, మండల రైతుబందు కోఆర్డినేటర్ వెంకటరెడ్డి, గ్రామ కోఆర్డినేటర్లు నామాల రవి, క్రిష్టారెడ్డి, ఏ.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు



నల్లబెల్లి, మే 9, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు సభకు నల్లబెల్లి మండలం నుండి తెలుగు తమ్ముళ్లు బయల్దేరారు. టిడిపి మండల బాధ్యులు మురికి రవీందర్, వల్లె పర్వతాలు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, సీనియర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయల్దేరినట్లు వారు పేర్కొన్నారు. నాడు తెలుగు ప్రజల ఆరాధ్య అభిమాని అన్న ఎన్‌టి రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ మళ్లి పునర్‌వైభవంతో రోజు రోజుకు పుంజుకుంటుందని రాభోయే రోజుల్లో పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే క్రమంలో అన్ని పార్టీల కంటే ఎక్కువ టిడిపి ముందు వరుసలో ఉండి ఉద్యమిస్తుందన్నారు. వీరి వెంట నాయకులు నీలం సుధాకర్, మేడిపల్లి ఐలయ్య, జక్కుల సాంబయ్య, ఉడుత సుదర్శన్, రావర్ల శ్రీను తదితరులు ఉన్నారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే సీతక్క

### మల్లూరు గుట్టపై ఘనంగా నాగవెల్లి ఉత్సవం
### నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు



మంగపేట మే9, ప్రభాతవార్త : మంగపేట మండలంలోని మల్లూరు శ్రీలక్ష్మీనర్సింహా స్వామి దేవాలయంలో గత 9రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ములుగు ఎమ్మెల్యే సీతక్క పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నాగవల్లి సందర్భంగా కొబ్బరికా కొట్టి పూజల్లో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో జాతీయ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి సీతక్క ముఖ్య అతిధిగా హాజరయ్యారు..

ఈసందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు సీతక్కకు స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని లక్ష్మీనర్సింహా స్వామిని కోరుకున్నాట్లు సీతక్క తెలిపారు. ఆలయం ఆవరణలో ఏర్పాట్లు చక్కగా చేశారని భక్తులకు ఇబ్బందులు కలగకుండా చేశారని ఆలయ కమిటీని సీతక్క అభినందించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లెపల్లి శివప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ గంటా సునీత, మండల ఉపాధ్యక్షులు గాడె శ్రావణ్‌కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రా కిషోర్, సీతక్క యువసేన మండల అధ్యక్షులు శిద్దాబత్తుల జగదీష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేందర్, ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుంధం, సీనియర్ నాయకులు పూజారి సమ్మయ్య, యర్రంగాని సురేష్, బండా జగన్ మోహన్‌రెడ్డి, తూడి భగవాన్‌రెడ్డి, లంజపెల్లి నర్సయ్య, గద్దం చిరంజీవి, బోడ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లూరు గుట్టపై శ్రీలక్ష్మీనర్సింహా స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 9వ రోజు నావల్లి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. చింతామణి పవిత్ర నిత్య సెలయేరులో ఉత్సవ విగ్రహాలకు పవిత్ర స్నానమాచరింపజేశారు. అనంతరం పల్లకిలో ఊరేగింపుగా తీసుకు వెళ్లి ఆలయానికి చేర్చారు. ఈకార్యక్రమంలో ఇఒ, చైర్మెన్, పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## రైతువేదికలో ఆయిల్‌ఫామ్‌పై అవగాహన సదస్సు



నర్సంపేట, మే 9, ప్రభాతవార్త : మండలంలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ పంట దీర్ఘకాలిక పంట ఒకసారి నాటితే 40 సంవత్సరాల వరకు కూడా దిగుబడి వస్తుందని అంతేకాకుండా నాటిన 4 సంవత్సరాల వరకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. అదేవిధంగా మూడు సంవత్సరాల వరకు అంతర పంటగా కూరగాయలు, పప్పుదినుసులు, మొక్కజొన్న, మిరప వంటి పంటలు పండిచ్చుకోవచ్చన్నారు. దీంతో రైతులు అధిక లాభాలు ఆర్జించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి, రైతు బందు కోఆర్డినేటర్ జయపాల్‌రెడ్డి, ఉద్యానవ అధికారి అల్లకొండ జ్యోతి, ఫీల్డ్ ఆఫీసర్ కర్ణాకర్, రామ్‌చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్‌నారాయణ, గురిజాల ఎంపిటిసి బందారి శ్రీలత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో హనుమాన్ నగరసంకీర్తన

దుగ్గొండి, మే 9, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మంపేట గ్రామంలో హనుమాన్ భక్తులు 41 రోజులు మాలాదారణ ధరించి 41 రోజులు ఉపవాసాలు ఉంటూ అంజనేయస్వామి పూజలు చేశారు. మంగళవారం నగర సంకీర్తన సందర్భంగా జెండాపండుగ నిర్వహించారు. గురుస్వామి రడం రాజేందర్ ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు శోభయాత్రతో వీదుల్లో తిరుగుతూ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయంలో హనుమాన్ భక్తులు ఘనంగా దేవుని పూజలు నిర్వహించారు. పిల్లా పాపలు చల్లంగా ఉండాలని దేవున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో భూమా సదయ్య, గిన్నెస్వామి, తడుక సందీప్, గిన్నె భాస్కర్, జెట్టబోయిన మొగిళి, దొనపాటి ఒంకార్‌రెడ్డి, కొత్తపెల్లి తరుణ్, మేక రాజయ్య, తెప్ప శంకర్, దండు రమేష్, బాసబోయిన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు మనోధైర్యం కల్పించాలి

దుగ్గొండి, మే 9, ప్రభాతవార్త : సమాజంలో వికలాంగులను చేరదీసి మనోధైర్యం కల్పించాలని తిమ్మంపేట సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అన్నారు. మంగళవారం వికలాంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మంపేట గ్రామంలో వికలాంగులు వివిధ సమస్యలతో బాదపడుతున్నారన్నారు. కార్పొరేషన్ సంస్థ నుండి ట్రై సైకిల్, వినికిడి పరికరాలు అందజేసి ఆదుకోవాలన్నారు. డిగ్రీ పూర్తి చేసిన వికలాంగులకు ల్యాప్‌ట్యాబ్, టూవిలర్, స్కూటీలు వికలాంగులకు న్యాయం చేయాలన్నారు.



కాటారం వార్త

## అనాథలు, వృద్ధులకు పండ్లు పంపిణీ

భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకుడు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహిత, బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహిత బత్తుల వెంకటేశ్వర్లు పుట్టిన రోజు సందర్భంగా బుధవారం పట్టణంలోని అనాద పిల్లలకు, వృద్ధులకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ మెంబర్ బత్తుల వెంకటేశ్వర్లు పుట్టిన రోజును పురస్కరించుకొని కేటికే 8వ గని ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జగత్‌రావు, గడిపే చక్రపాణి, రాంచందర్, మాతంగి రమేష్, రాజేందర్, శ్రీకాంత్, సుద్దాల సతీష్, పాష, అప్పం రాములు, కనగంటి సత్తయ్య, శ్రీనివాస్, జ్ఞానేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీష్షులు ప్రజలపై ఉండాలి..

**-బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్**

**-బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

మల్హార్‌రావు, మే 10, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలోని ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో రెండు రోజులుగా జరుగుతున్న పెద్దమ్మ తల్లి బోనాల జాతరకు బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి, బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి బుధవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ముదిరాజ్ కులస్థులు, ఆలయ కమిటీ నిర్వాహకులు బిజేపి నాయకులకు డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలు, మంథని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వివేక్ వెంకటస్వామిని, చంద్రుపట్ల సునీల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బిజేపి పార్టీలో పలువురు యువకులు రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో వారివెంట బిఎస్ఎ నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరి సతీష్, పెద్దపల్లి పార్లమెంట్ ఐటి సెల్ కన్వీనర్ భామారపు సంపత్, మండల ఉపాధ్యక్షుడు వేముల సంపత్, అంగజాల సంజీవ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎస్కే నిషాన్ పాషా, సీనియర్ నాయకులు గపనవేన రాజయ్య, నేరేడుకొమ్ము సుగుణాకర్, చందు, అశోక్, దేవనవేన దేవేందర్, కార్యకర్తలు, ముదిరాజ్ కులస్థులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



# గిరిజనులు ఆర్థికంగా ఎదగాలి..

**-నాబార్డు రీజనల్**

**జనరల్ మేనేజర్ ఉషా**

మహముత్తారం, మే 10, ప్రభాతవార్త




గిరిజనులు నాబార్డు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని నాబార్డు తెలంగాణ రీజినల్ జనరల్ మేనేజర్ ఉషా పి.టీ అన్నారు. మహముత్తారం మండలంలోని బోర్లగూడెంలో సమగ్ర గిరిజన అభివృద్ధి పథకం(మా తోట) పథకాన్ని నాబార్డు ఆర్థిక సహకారంతో షార్ప్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జీవనోపాధి కింద ఒకరికి కిరాణ షాప్, మరొకరికి మేకలను అందజేశారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ..ఈపథకాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని, దీనికి మీ అందరి సహకారం ఉండాలని రైతులకు సూచించారు. అందరికీ షార్ప్ సంస్థ ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. అంతకముందు జిల్లా వ్యవసాయాధికారి విజయ్ భాస్కర్, జిల్లా ఉద్యానవన అధికారి సంజీవరావు మాట్లాడారు. పండ్ల తోటలతో పాటు పామాయిల్ తోటలను పెంచుకోవాలని సూచించారు. అలాగే వాతావరణ నిర్థారణ పథకంలో భాగంగా పండిఉత్తున్న కూరగాయాల ప్రదర్శనను సందర్శించారు. ఈకార్యక్రమంలో నాబార్డు ఏజీఎం ఎల్.చంద్రశేఖర్, డిడిఎం రవి చైతన్య, ఎల్‌డిఎం తిరుపతి, జడ్పీటీసీ శారధ, రేగులగూడెం సర్పంచ్ దేవేందర్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి సతీష్, ఏఈఓ అస్మా, డిహెచ్ఓ రమేష్, తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్, షార్ప్ సీఈఓ కూరెళ్ల నర్సింహ చారి, సిబ్బంది పోలోజు నర్సింహ చారి, పల్లగొర్ల యాదగిరి, రాజేష్, వన సమాఖ్య ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, టిడిఎఫ్ అధ్యక్షుడు మహేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మండల టాపర్‌గా ఆదర్శ

కాటారం, మే 10, ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల టాపర్‌గా ఆదర్శ హైస్కూల్ నిలిచింది. ఆదర్శ హైస్కూల్ విద్యార్థి యశ్వంత్ 10జిపిఏతో మండల టాపర్‌గా నిలిచాడు. దాక్షాయని 9.8, శ్రీచరణ్ 9.8, శివకుమార్ 9.7, తులసి 9.5, శివ 9.5లతో పాటు 9జిపిఏ పైగా పదిమంది విద్యార్థులు సాధించారు. 100%ఉత్తీర్ణతతో పాటు మండల టాపర్‌గా విద్యార్థులు నిలవడం పట్ల ఆదర్శ విద్యాసంస్థల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపల్ కృషితలు హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## పది ఫలితాల్లో శ్రీ నేతాజీ విద్యార్థుల ప్రభంజనం

గణపురం, మే 10, ప్రభాతవార్త



మండలంలోని బస్వారాజుపల్లిలోని శ్రీ నేతాజీ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన పది ఫలితాల్లో ఏ.సహన 9.7/10జిపిఏ, పది మందికి పైగా విద్యార్థులు 9.0/10జిపిఏతో పాటు మండలంలో 100%ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల కరస్పాండెంట్ ఉడత సాంభయ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, తల్లిదండ్రులను పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**-కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్**

మహముత్తారం, మే 10, ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని మహముత్తారం తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మహముత్తారం మండలకేంద్రంలో గిరిజన సహకారం సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రైతు నేరుగా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద పోసి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏగ్రేడ్‌కు 2060, సిగ్రేడ్‌కు 2040మద్దతు ధర ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జీసీసీ మేనేజర్ హరిలాల్, జడ్పీటీసీ ఎల్.శారధ, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, ఎంపిటీసీ శ్రీపతి సురేష్, ఏఈఓ పుష్పలత, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జీసీసీ సేల్స్ ఉమెన్ గావిడి పద్మ-రాజయ్య, రైతులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శులకు బిజేపి అండగా ఉంటుంది

**-మాజీ ఎంపి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**-బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

కాటారం, మే 10, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందర 13రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపి గడ్డం వివేక్ వెంకటస్వామి, బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మద్ధతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడారు. గతంలో సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నప్పటికీ విధుల్లో చేరకపోతే తొలగిస్తామని బెదిరింపులకు గురి చేస్తు ఊరుకునే ప్రసక్తే లేదని, బిజేపి వారికి అండగా ఉంటుందని ఎట్టి పరిస్థితుల్లో భయపడొద్దని అన్నారు. న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాల్సింది పోయి బెదిరించడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, బిఎస్ఎ నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరి సతీష్, పెద్దపల్లి పార్లమెంట్ ఐటీసెల్ కన్వీనర్ భీమారపు సంపత్, మహముత్తారం మండల అధ్యక్షుడు పిలుమరి సంపత్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు నడిగోటి శ్రీవాణి, సీనియర్ నాయకులు మెరుగు సౌజన్య, బొంతల రవికుమార్, ఎడ్ల సదాశివ్, పూర్ణచందర్, కోరబోయిన మల్లిఖార్జున్, బూడిద తిరుపతి, బొడ్డు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# కేయూలో కాంట్రాక్టు అధ్యాపకుల ధర్నా

ఎడ్యుకేషన్ కేయూ, మే9 (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి మంగళవారం కేయూ పరిపాలన భవనం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, జాక్‌చైర్మన్ డాక్టర్ పి.కర్ణాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు




వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్డిప్రసాద్, గడ్డం కృష్ణ, చిర్రరాజు, రాజేశ్వరి, ఫిరోజ్‌పాషా, రవికుమార్, కవిత, వినుత, కల్పన, ప్రియాంక, శ్రీదేవి, మంజుల, శ్రీలక్ష్మీ, నాగయ్య, చందులాల్, సంగీత్‌కుమార్, సుజాత, భాగ్య, విద్యాసాగర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ కమీషనర్ చైర్మన్‌ను కలిసిన ఆరె సంక్షేమ సంఘం

(ప్రభాతవార్త)ప్రతినిధి- హన్మకొండ: జాతీయ వెనుకబడిన తరగతుల ఓబీసీ కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారామ్ అహీర్ రాజ్య సభ సభ్యులు డా. లక్ష్మణ్ బీసీ సంఘాల జాతీయ నేత రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ బృందం కలిసి ఆరె కులాన్ని త్వరగా ఓబీసీ జాబితాలో చేర్చాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కులస్తులు విద్యాపరంగా సామాజికపరంగా ఆర్థికపరంగా, రాజకీయ పరంగా ఎన్నో విధాలుగా వెనుకబడి ఉన్నారు. మా ఆరె కులస్తుల జీవన విధానం ప్రభుత్వం సగటు జీవన విధానానికంటే తక్కువగా ఉందని గతంలో కమీషనర్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. ఓబీసీ చైర్మన్ రాష్ట్రంలో పర్యటించి పబ్లిక్ హియరింగ్ నిర్వహించి అవసరమైన సమాచారం సేకరించడం జరిగింది. కానీ ఆ కమిటీ కాలపరిమితి ముగిసినందున వారు నిర్ణయం తీసుకోలేక పోయారన్నారు. నూతనంగా ఓబీసీ కమిషన్ చైర్మన్‌గా ఎన్నికైన మీరు ఆరె కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చే ప్రక్రియను వేగవంతం చేసి మా కులానికి న్యాయం చేయాలని అభ్యర్థించారు. ఓబీసీ కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారామ్ అహీర్ సానుకూలంగా స్పందించారు. మీ సమస్య నా దృష్టికి వచ్చిన మీ కోరిక న్యాయమైనది. త్వరలో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ దిగంబరరావు, ఉపాధ్యక్షులు ఇంచార్జి జెండా రాజేష్, రైతు సంఘం రాష్ట్ర చైర్మన్ మోర్తాల చందర్‌రావు, స్టీరింగ్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయితిరుపతి, నాగుర్ల శంకర్‌రావు, మారుజోడు నర్సింహారావు, కంటాల సత్యనారాయణ, రాము దూక్కిడి నాగేశ్వరరావు, భూపతి రావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ గ్రంథాలయ మెంబర్ ఇన్‌చార్జిగా ప్రొ.షమిత

ఎడ్యుకేషన్ కేయూ, మే9 (ప్రభాతవార్త) :



కేయూ జువాలజీ విభాగం ప్రొ.జి.షమిత విశ్వవిద్యాలయ గ్రంథాలయ మెంబర్ ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఆమెను తదుపరి ఉత్తర్వుల వరకు నియమిస్తు రిజిస్ట్రార్ ప్రొ.టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. మంగళవారం ఆమె డా.రాధిక నుంచి పదవీ బాధ్యతలు తీసుకున్నారు. విశేష బోధనా పరిశోధనానుభవం గల ప్రొ.షమిత డీన్, అకాడమిక్ ఆడిట్‌గా పదవీబాధ్యతలు నిర్వహిస్తున్నారు. యూనివర్సిటీ నాక్ స్టీరింగ్ కమిటీలో మెంబర్‌గా ఉన్నారు. నాక్ బృందం విశ్వవిద్యాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో గ్రంథాలయాన్ని అన్ని రకాలుగా సిద్ధం చేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా ఆమెను డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రొ.వంతంగి వెంకటేశ్వర్లు, అదనపు పరీక్షల నియంత్రణాధికారి ప్రొ.ఎస్.జ్యోతి,స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొ.సవితా జ్యోత్స్న, ఇంజనీర్ భవానిప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది టి.జవహర్, ఐజాక్ ప్రభాకర్ డా.ఎస్.సుజాత, వి.కృష్ణమాచార్య, డా.అంజయ్య, పి.నవీన్, ఎం.పద్మ పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

(ప్రభాతవార్త)ప్రతినిధి- హన్మకొండ: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని, వారి సంక్షేమం కోసం మైనారిటీ జాతీయ కమీషన్ నిరంతరం పాడుపడుతోందని, మైనార్టీ జాతీయ సభ్యులు సయ్యద్ షెహజాదిసాహెబ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి 15 సూత్రాల అమలు అనే అంశంపై సంబంధిత శాఖ అధికారులు, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన జాతీయ మైనార్టీ కమీషన్ మైనార్టీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర శాసన సభలు చేసిన చట్టాల అమలు తీరును, సమస్యలను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. కమిషన్‌కు సివిల్ కోర్టు అధికారులున్నాయని, మైనార్టీ ఎదుర్కొంటున్న



సమస్యలు, హక్కులను విస్మయించే వారిపై కమీషన్ చట్టపరంగా చర్యలు తీసుకుంటోందన్నారు. పేద ప్రజలు, మైనార్టీల కోసం అమలు చేస్తున్న ఐసీడీఎస్, సర్వశిక్ష అభియాన్, మరద్నాల ఆధునీకరణ, ఆర్థిక ఉపాధి రంగాల్లో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చడం తదితర అంశాలపై ప్రభుత్వాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు చూడాలన్నారు. మైనార్టీ, ఉర్దు మీడియం పాఠశాలల్లో సరిపడా టాయిలెట్లు ఉన్నాయా అని అధికారులను ప్రశ్నించారు. అన్ని రాష్ట్రాల్లోను మైనార్టీ ఉద్యోగులు, మహిళలు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తోందన్నారు. మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అబ్దుల్ బారి, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, డీఈవో అబ్దుల్‌హై, అడిషనల్ కమీషనర్ అనిసూర్ రషీద్, మైనార్టీ నాయకులు మసూద్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమ చైతన్య మసోత్సవం సందర్భంగా ఆటల పోటీలు

(ప్రభాతవార్త)ప్రతినిధి- హన్మకొండ:



మేడే సందర్భంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న కార్మిక సంక్షేమ చైతన్య మాసోత్సవాల సందర్భంగా నెల రోజుల పాటు కార్మికుల సంక్షేమం కోసం ప్రతి రోజు చేపడుతున్న కార్యక్రమాలను వివరించి అదేవిధంగా కార్మికుల మానసిక ఉల్లాసం కోసం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ, కార్మిక శాఖ కార్మిక సంఘాల, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో నేడు, రేపు కార్మికులకు 10 విభాగాల క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్మిక మసోత్సవ కోఆర్డినేటర్లు పుల్ల శ్రీనివాస్, కేషోజు ప్రణయ్, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, పలు కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత మహిళా రెజిలర్లకు న్యాయం చేయాలి

(ప్రభాతవార్త)ప్రతినిధి- హన్మకొండ: భారత మహిళా రెజిలర్లకు న్యాయం చేయాలని, మహిళా రెజిలర్లకు లైంగిక వైదింపులకు గురి చేసిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషన్ సింఘ్‌ను వెంటనే అరెస్టు చేయాలని విసికె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. జిలుకర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. విసికె పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశానికి అంతర్జాతీయ గౌరవం ఖ్యాతి తెచ్చిన రెజిలర్లను బిజెపి నాయకుడు బ్రిజ్ భూషన్‌సింఘ్ లైంగికంగా వేధించాడని గత ఇరవై రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో రెజిలర్లు న్యాయ పోరాటం చేస్తున్నా దేశ ప్రధాని మోదీ స్పందించక పోవడం సిగ్గుచేటని అన్నారు. నేరచరిత్ర వున్న బ్రిజ్‌భూషణ్‌ను రెజ్లింగ్ ఫెడరేషన్‌కు చైర్మన్‌గా నియమించడం సరికాదని సనాదన ఫాసిస్టులకు ఈ దేశ మహిళలంటే గౌరవం లేదని అన్నారు. బిజెపి అంటే బలాత్కార్ జనతా పార్టీ అని ఇనామ్ జాతీయ నాయకుడు జుబేర్ అన్నాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసిస్టడీ ఫోరం వ్యవస్థాపక చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ మహిళా క్రీడాకారులకు న్యాయం జరిగే వరకు దేశ ప్రజలు అండగా ఉంటామని హిందువుల పార్టీ అని చెప్పుకుంటున్న బిజెపి హిందువులపైన ఇలాంటి వేదింపులకు గురి చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ దేవేందర్, మహ్మద్ అబ్దుల్‌ఖాదర్, డా.తిరుణహరి శేషు,, కన్నం సునీల్, పుట్ట రవి, ఉదయ్‌సింగ్, రవీందర్, కొయ్యడ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట వార్త

# విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలి

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, మే 9, ప్రభాతవార్త**

విద్యార్థులు కష్టపడి తమ లక్ష్యాలను చేదించి సాధించాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని సిద్దార్థ డిగ్రీ పీజీ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థుల తమ తల్లిదండ్రుల ఆకాంక్షలను, దేశ భవిష్యత్తును ప్రతిభింబించేలా కష్టపడాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించి నర్సంపేట నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్రానికి మంచి గుర్తింపును తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, కాకతీయ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఖానాపురం, మే 9, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మార్కెట్ ఆవరణలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోనే పాఖాల సరస్సు ఒక గుర్తింపు ఉందని అలాంటి సరస్సు ప్రాంతంలో ఎప్పుడు లేనంత యాసంగి విస్తీర్ణం ఇవ్వడం జరిగిందని అన్నారు. మైసమ్మతల్లి ఆశీర్వదంతోనే పాఖాల సరస్సుకు గోదావరి జలాలు వచ్చాయని అన్నారు. ఇంత వేసవి కాలంలో కూడా సరస్సులో 16.50 ఫీట్ల నీరు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల కోసం ఏదైనా పని ఉపయోగపడుతుంది అంటే ఎంత ఖర్చు అయినా దానికి వెనుకాడరని అన్నారు. రాళ్ల వానవల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని అది దేశంలోనే ఒక తెలంగాణ రాష్ట్రంలోనే అమలు అవుతుందని అన్నారు. రైతులు నష్టపరిహారానికి కటాఫ్ డేట్లు ఉండవని అన్నారు. రైతులు ఎవరు అదైర్యపడోద్దని చివరి గింజ వరకు కొనుగోలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, ఆర్ఎస్ఎస్ మండల సభ్యుడు కుంచారపు వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ మేడిద కుమార్, రాగంపేట సర్పంచ్ ఐలయ్య, సొసైటి సిఇవో అంజనేయులు, సిబ్బంది రాజు, వినయ్, భీమయ్య, వెంకటేశ్వర్లుతో పాటు సొసైటి డైరెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ విద్యార్థులు

**చెన్నారావుపేట, మే 9, ప్రభాతవార్త**

ఇంటర్ వార్షిక ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. మంగళవారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల్లో స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల గురుకులం అమీనాబాద్ మోడల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. మొదటి సంవత్సరం సీఈసి విభాగంలో కస్తూర్బా గురుకులం విద్యార్థిని వి.లక్ష్మి 500 మార్కులకు గాను 438, ఆర్. ప్రియాంక 417 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం సిఇసి విభాగంలో ఎం.మమత 936 మార్కులు, ఆర్.సుస్మిత 931 మార్కులతో సాధించారు. అలాగే మొదటి సంవత్సరం ఎంపిహెచ్‌డబ్ల్యూలో ప్రసన్న 465, ఇ.పూజ 461 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో జి. శ్రీవర్ష 959, కే. నందు 950 మార్కులు సాధించారని గురుకులం ప్రిన్సిపాల్ జ్యోతి పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే అమీనాబాద్‌లోని మోడల్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం బిపిసిలో పూజారి మనీష 960 మార్కులు కందికొండ నవ్య 952 మార్కులు సాధించారు. రాగిరి శాలిని 892 మార్కులు సాధించారు. ఎంపిసి విభాగంలో మొగులోజు ధరణి 940, దారావత్ మౌనిక 881, మేర్గు శృతి 878, జర్పుల అంజు 857 మార్కులు సాధించారు. అలాగే ఆర్ట్స్ విభాగంలో బుర్రి రాంప్రసాద్ 916, కుంబ





హర్షిత 834 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో గుగులోతు పావణి 416, జరుపుల సునిత 407, ఆంగోతు అఖిల 405 మార్కులు సాధించగా ఆర్ట్స్ విభాగంలో 425, ఆరె శివ 331 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్‌పి ప్రసన్నలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్‌లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## పట్టణంలో కుల సంఘు భవనాలను నిర్మించాలి



**నర్సంపేట, మే 9, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో కుల సంఘ భవనాలను నిర్మించాలని దళిత ప్రజా సంఘాల దళిత ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో నిజనిర్థారణ కమిటీ ఏర్పాటు చేస్తామని కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని గెస్ట్‌హౌజ్‌లో దళిత ప్రజా సంఘాల జెఏసీ కో కన్వీనర్ గుంటి వీరప్రకాష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కుల సంఘాల భవనాల నిర్మాణంలో ప్రజలను మధ్యపెట్టి కులాల మధ్యన చిచ్చు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార పార్టీ నాయకులపై విమర్శలు చేశారు. అందుకు ప్రతి విమర్శగా అధికార పార్టీ వారు నర్సంపేట పట్టణ అభివృద్ధిని అడ్డుకుంటూ, కోర్టులలో కేసులు వేస్తూ ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందకుండా చేస్తున్నారని ప్రతి విమర్శలు చేస్తున్నారు. విషయాలన్నీ, గమనిస్తున్న దళిత ప్రజా సంఘాల జెఏసి నాయకులు వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియజేయాలని, రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమానికి ముందుకు రావాలని కుల సంఘాల భవనాల నిర్మాణంలో భాగస్వాములు కావడానికి దళిత ప్రజా సంఘాల జెఏసీ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ కోట దేవిడ్, అందె రవి, తడుగుల విజయ్, మైసూ శోభన్‌బాబు, బోయిని నారాయణ, శ్రీకాంత్, యాకుబ్, దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

**నర్సంపేట, మే 9, ప్రభాతవార్త**

పేద ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ కాలనీ సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి నల్లా నీరు అని వేలకోట్లు ఖర్చుపెట్టి మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం, కానీ ఇట్టి మిషన్ భగీరథ పతకం నర్సంపేట నియోజకవర్గంలో అట్టర్‌ప్లాఫ్ అయిందని పట్టణంలోని 15వ వార్డు తెలంగాణ కాలనీలో 48 ఇళ్లకు గాను ఐదు ఇళ్లకు మాత్రమే మిషన్ భగీరథ నీరు వస్తున్నదని మిగతా వాళ్ల నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నర్సంపేట పట్టణంలో ఈ పరిస్థితి ఉంటే మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజల పరిస్థితిని ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వం రోడ్డు, డ్రైనేజీ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, రోడ్డు, డ్రైనేజీ సౌకర్యం లేక దుర్గంధంలో బతుకు వెళ్లదీస్తున్నారు. సుందీకరణ పేరుతో పాఖాల సెంటర్‌లో ఫౌంటెన్ నిర్మించడం ఎందుకు, ఆద్భులతో పక్కనే ఉన్న తెలంగాణ కాలనీలో రోడ్డు డ్రైనేజీ నిర్మించి కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించవచ్చు కదా... పేద ప్రజల సమస్యలు పరిష్కరించకుండా వాటర్ ఫౌంటేన్ సోకులు ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు.

## గ్రామ గ్రామాన హోరెత్తిన హనుమాన్ నామస్మరణ




**నల్లబెల్లి, మే 9, ప్రభాతవార్త**

మండలంలోని గ్రామ గ్రామాలలో మంగళవారం హనుమాన్ భక్తుల శోభయాత్రలు ప్రత్యేక పూజలు అంజనేయస్వామి నామస్మరణతో భక్తులతో హోరెత్తింది. రంగాపురం గ్రామంలో మాజీ వైస్ ఎంపిపి పాలెపు రాజేశ్వర్‌రావు దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు స్థానిక దేవాలయంలో చందనాధి అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు, దీక్షా పరులకు రాజేశ్వర్‌రావు దంపతులు మహాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నారక్కపేట గ్రామంలో సైతం హనుమాన్ భక్తులు నరక సంకీర్తన నిర్వహించి స్వామివారి శోభయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించి అంజనేయస్వామికి చందనాది అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు తమలపాకులతో అర్చన తదితర దైవిక కార్యక్రమాలు చేపట్టడంతో గ్రామంలో పండుగ వాతావరణం చోటు చేసుకుంది. ఏవాడ చూసిన హనుమాన్ బక్తులు కనిపించడంతో మండలంలోని పలు గ్రామాలలో హనుమాన్ దీక్షా పరుల భజనాలు, సంకీర్తనలు, నృత్యాలు భక్తి పారవశ్యంతో అంబరాన్ని అంటాయి.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**- సర్పంచ్ తప్పెట రమేష్**



**చెన్నారావుపేట, మే 9, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని లింగాపురం సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెల రమేష్ అన్నారు. రాష్ట్రంలో ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం నిర్ణయించిన నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం గడువు పూర్తి ఐన తరువాత కూడా రెగ్యులర్ చేయక పోవడం సిగ్గుచేటని గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా ముఖ్యమని చాలిచాలని జీతాలతో ఉద్యోగం చేస్తున్న జూనియర్, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యూలర్ చేయకపోవడం వలనే సమ్మెకు దిగారని కనీసం టెంట్ వేసుకొని సమ్మె చేసుకొనే అవకాశం కల్పించకపోవడం బాధకరమని కార్యదర్శులు న్యాయమైన పోరాటం చేస్తున్నారని అలాంటి వారిని సమ్మె విరమించక పోతే ఉద్యోగాల నుండి తొలగిస్తామని ప్రభుత్వం నోటీసు ఇవ్వడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలి

**చెన్నారావుపేట, మే 9, ప్రభాతవార్త**



గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులు వేగవంతగా జరగాలని జిల్లా పరిషత్ డిప్యూటి సిఇవో సాహితి అన్నారు. చెన్నారావుపేట మండలాన్ని మంగళవారం సందర్శించారు. చెన్నారావుపేట గ్రామ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపట్టే అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అలాగే పనుల్లో నాణ్యత ఉండాలన్నారు. గ్రామాలు పచ్చదనాన్ని పెంచి పారిశుద్య నివారణపైనే దృష్టిపెట్టాలన్నారు. ఇవేకాకుండా మండలంలో అన్ని గ్రామాల్లో ఈ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భారతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ మంగీలాల్, సూపరిండెంట్ దయాకర్, వర్క్ఇన్‌స్పెక్టర్ రఘు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే చంద్రబాబు నాయుడి లక్ష్యం

**ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిద్దాం**
**రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయకేతనం**
**ఖమ్మం అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు**
**ములుగు కో ఆర్డినేటర్ సాంబశివ రావు**
**పార్లమెంట్ కో ఆర్డినేటర్ రాంచందర్ రావు**
**టిడిపి మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య**





**ములుగు, మే 9, ప్రభాతవార్త :** నిరుపేదల సంక్షేమమే టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడి లక్ష్యమని మినీ మహానాడు ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కో ఆర్డినేటర్ రాంచందర్ రావు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, ములుగు కో ఆర్డినేటర్ మందూరి సాంబశివరావు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో లీలా గార్డెన్‌లో మంగళ వారం మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. మొదట టిడిపి జెండాను ఆవిష్కరించిన అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని, అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధే టిడిపి లక్ష్యమని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి హయాంలో పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. తెలంగాణలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి టిడిపికి తిరిగి పుంజుకుందని అన్నారు. ప్రాణం పోస్తూ పార్టీకి రాష్ట్రంలో తగిన గుర్తింపు తీసువస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తున్నారని తెలిపారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించి ఆశయాలకు అనుగుణంగా, ప్రస్తుత టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించాయని వారు వివరించారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్నామని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసి, ప్రజా సంక్షేమ పాలన అందిస్తామని వారు తెలిపారు. మొత్తం పదిహేడు పార్లమెంట్ నియోజకవర్గ పరిధుల్లో మినీ మహానాడు ప్రోగ్రాంలు నిర్వహించి మహానడు నాటికి పార్టీకి పునర్ వైభవం తీసుకురానున్నామని ఆయన వివరించారు. ఇప్పటి వరకు మహబూబ్ నగర్, సికింద్రాబాద్, హైదరాబాద్, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్ పార్ల మెంట్ నియోజకవర్గాల్లో మినీ మహానాడు కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో నాయకుల్లో నూతన ఉత్సాహం నింపుతున్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జీలు ఏర్ల వెంకన్న, భూక్య సునీత, అడవ నర్సింగరావు, దారావత్ వెంకటేశ్, ముద్రగడ వంశీ, మాధవీ లత, ఈసం శశిధర్, టిడిపి నాయకులు దేవా నాయక్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు పొగాకు జయరాం, కాసాని సాయి పాల్గొనగా సుమారు వెయ్యి మంది కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా మినీ మహానాడు సందర్భంగా బుల్లెట్ వెంకన్న ఆధ్వర్యంలో కళాకారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా వెంకటాపూర్ సబ్ ఇన్స్‌పెక్టర్ తాజుద్దీన్ జన్మదిన వేడుకలు



**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:** వెంకటాపూర్ సబ్ ఇన్స్‌పెక్టర్ తాజుద్దీన్ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం శాలువాతో సన్మానించి పూలబొకే అందజేసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు రామిల్ల రాజేందర్, ములుగు జిల్లా జాగృతి అధికార ప్రతినిధి అంతటి రాము, మండల పార్టీ అధికార ప్రతినిధి ముడిగా రాజ్‌కుమార్, జాగృతి నాయకులు మునిగంటి హరీష్, చేన్న ప్రశాంత్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సాంబయ్య, ప్రముఖులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అంగవైకల్యంతో బాధపడుతున్న యువతికి గాలి పరుపు అందించిన తస్లీమా

-వైకల్యం శరీరానికే మనసుకు కాదు
-సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



**ములుగు రూరల్ ప్రభాతవార్త:** చిన్నతనంలోనే మానసిక స్థితి కోల్పోయి కాళ్ళు, చేతులు పడిపోయి అంగవైకల్యంతో బాధపడుతున్న యువతికి చేయూతనందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఔదార్యాన్ని చాటుకున్నారు. ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన పోరిక సునీత రవీందర్ దంపతుల కూతురు రజిత చిన్నతంలోనే మతిస్థిమితం కోల్పోయి, కాళ్ళు, చేతులు మొత్తం స్పర్శ కోల్పోయి మంచానికే పరిమితమై ఉంటుంది. ఆమె బాగోగులు తల్లి చూసుకుంటుంది. కనీసం కాలకృత్యాలు చేసుకోలేని పరిస్థితి, ఎప్పటికీ మంచంలో పడుకొని ఉండటంతో చర్మానికి పుండ్లు అయి అవస్థలు పడుతుందని, ఆమె పరిస్థిని గురించి సబ్ రిజిస్ట్రార్ తస్లీమాకు తెలుపగా వెంటనే స్పందించి మంగళవారం వెళ్ళి ఆమె పరిస్థితిని చూసినా తస్లీమా చలించిపోయారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5200 విలువ గల గాలి పరుపు అందించి వారికి ఆసరాగా నిలిచారు. వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదనే కృత నిశ్చయం కలిగి ఉండాలని, యువతికి తస్లీమా మనోధైర్యంతో కల్పించారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## గొత్తెలు మావోలకు సహకరిస్తే కఠిన చర్యలు

-సామాజిక చైతన్యం అయితేనే అభివృద్ధి
-పిల్లలకు చదివిస్తేనే గూడెంలకు ప్రగతి
-తాడ్వాయి మండల గొత్తెలకు పోలీసుల అవగాహన



**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ గ్రామాలలో నివసిస్తున్న గొత్తికోయ గిరిజనులు మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి బతుకుదెరువు కోసం వలస వచ్చి ములుగు జిల్లాలోని పలు మండలాల్లో సమీప అడవుల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు. వారికి ఏ సమస్య వచ్చినా, ఏ ఆపద వచ్చినా ప్రభుత్వం తరుపున పోలీసు అధికారులు సహాయ సహకారాలు చేస్తున్నారు. అడవిలో నివసిస్తున్న గొత్తెలకు స్వచ్ఛంద సంస్థల ద్వారా సోలార్ లైట్లను పంపిణీ చేయడం, చీకట్లో ఉండకుండా కరెంటు సౌకర్యం కల్పించడం, వారు నీళ్ళు తాగి అనారోగ్యానికి గురి కాకుండా సమీప ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందించడం చేస్తున్నారు. ఈ సందర్భంగా తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. తాడ్వాయి మండలంలోని మొండ్యాలతోగు, కొండపర్తి, దేవునిగుట్ట, గంగారం, అన్నారం, లవ్వాల, తిప్పలగడ్డ, నీలాలతోగు, బయ్యక్కపేట అడవిలో నివసిస్తున్న గొత్తెకోయలకు చలికాలంలో ఇబ్బందులు పడకుండా వందలాది మందికి బట్టలు పంపిణీ చేశామన్నారు. అంతేకాకుండా పిల్లలు చదువుకునేందుకు విజ్ఞానవంతులు కావాలని, అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. గొత్తికోయ గిరిజనులు సామాజిక చైతన్యం అయితేనే అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ఇన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినప్పటికీ మావోయిస్టులకు సహకరించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# ములుగు వార్త

## టిఎస్‌సిఎంఎంఎస్ ప్రారంభించిన ఆర్డీఓ



**ములుగు, మే 9, ప్రభాతవార్త :** వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ అండ్ మానిటరింగ్ సిస్టంను ములుగు ఆర్డీఓ రమాదేవి మంగళవారం ప్రారంభించారు. ఈ సిస్టం దా ్వరా తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజెన్ల పోషణ మరియు సంక్షేమ చట్టం, 2007 ప్రకారం కేసులు ఫైల్ చేయవచ్చునని అన్నారు. ఇక నుంచి వయోవృద్ధులు తమకు కావాలసిన పోషణ భృతి కోసం ఆన్ లైన్ వెబ్ సైట్‌లో ఎక్కడి నుండి అయినా దరఖాస్తు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. వయోవృద్ధులను వేధించినా, హింసించినా నిరాధారణకు గురిచేసిన హెల్ప్ లైన్ నెంబర్ 14567 ను సద్వినియోగం చేసుకోవచ్చునని జిల్లా సంక్షేమ అధికారి ఇ. ప్రేమలత తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, నరేష్, ఎఫ్.ఆర్.ఓ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సంఘం కార్యవర్గానికి సన్మానం

**ములుగు, మే 9, ప్రభాతవార్త :** కేంద్ర సంఘం నూతన కార్యవర్గాన్ని టిఎన్జీవోస్ ములుగు జిల్లా



అధ్యక్షుడు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, కార్యదర్శి పోలు రాజు ఆధ్వర్యంలో కేంద్ర సంఘం అధ్యక్షులు మామిండ్ల రాజేందర్ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ తో పాటు కార్యవర్గ సభ్యులన హైదరాబాద్‌లో నాంపెల్లి టీఎన్జీవోస్ కేంద్ర కార్యాలయంలో శాలువాతో గజమాలతో సన్మానించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగ సమస్యలపై టిఎన్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుందని అన్నారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని, ప్రతి ఒక్క ఉద్యోగి సహాయ సహకారాలు ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులకు నూతన కార్యవర్గానికి ములుగు జిల్లా ఉద్యోగుల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు, అసోసియేట్ ప్రసిడెంట్ రాజేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీ గౌసోద్దిన్ మరియు జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## మాల్యాద్రి గ్రూప్స్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మంగపేట మండలం మల్లూర్ శ్రీ హేమాచల లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో భక్తులకు మాల్యాద్రి గ్రూప్స్ కామిరెడ్డి రామకొండ రెడ్డి, వెంకట్‌రెడ్డి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్లను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లూర్ దేవస్థాన చైర్మన్ నుతిలకంటి ముకుందాం, ఆలయ ఈఓ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, ముగల రమేష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, మండల యూత్ నాయకులు జానపట్ల విష్ణు, రవికిరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లోని పేదోళ్ల ఇండ్లకి నామకరణం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**మామునూర్ ప్రభాతవార్త మే 09:** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ ఆధ్వర్యంలో రెండు భూపోరాట కేంద్రలలో పేద ప్రజలు గుడిసెలు వేసుకొని సంవత్సరం పైగా నివాసం వుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ భూపోరాట కేంద్రాలకు ఊరు నామకరణం, గృహప్రవేశం చెయ్యడానికి ముఖ్య అదితిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరై జెండా ఎగరవేసి శిలాపలకం ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి వీరభద్రం, జి నాగయ్య మాట్లాడుతూ చాలా రోజులుగా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని అనేక ఇబ్బందులు పడుతూ ఈరోజున గృహప్రవేశాలు చేసుకోవడం చాలా సంతోషం అన్నారు. జక్కలోద్ది భూపోరాటానికి ప్రగతినగర్, బెస్తం చెరువు భూపోరాటానికి లక్ష్మీపురం అని నామకారణం చేసి శుభాకానక్షలు తెలిపారు పేదవాడి కష్టాలు ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా పేద ప్రజలు వేసుకున్న ఇండ్లకి ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఇవ్వాలి అన్నారు. రానున్న రోజులో ఇదే స్పూర్తితో ప్రభుత్వాలతో పోరాటం చేసి సాధించుకోవాలని పేద ప్రజలకోసం ఎర్ర జెండా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, సిపిఎం జిల్లా కమిటీ కార్వవర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, సింగారపు బాబు, సమ్మయ్య శ్రీధర్, బషీర్, యాదగిరి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాయస్వామి, కేవిపీస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామస్వామి, కేవిపీస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి, ఉసిల్ల కుమార్, దుర్గయ్య, అనీల్, మాలోతు ప్రత్యుష గణిపాక ఓదెలు, లక్క రమేష్, రత్నం జ్యోతి దాసు సోషల్ మీబియా కార్యదర్శి గజ్జ చందు ప్రజలు పాల్గొన్నారు.






## సమ్మర్ క్యాంపులకు క్రీడాసామాగ్రి పంపిణీచేసిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** కలెక్టరేట్ కార్యాలయంలో సమ్మర్ క్యాంపు నిర్వాహకులైన శిక్షకులకు క్రీడా సామాగ్రిని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మంగళవారం అందచేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ క్యాంపులు ఈనెల 1నుంచి 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్బన్ పరిధిలో రెండు, రూరల్ పరిధిలో పది క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఔత్సాహికులైన 14సంవత్సరాలలోపు బాల బాలికలు ఈ క్యాంపులో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ క్యాంపులో వాలీబాల్, సాఫ్ట్‌బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, మార్షల్ ఆర్ట్స్, పుట్‌బాల్, టైక్యాన్, బాక్సింగ్ తదితర క్రీడలలో శిక్షణ పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరాలను జిల్లాలోని ఆసక్తిగల బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన డిప్యూటి మేయర్ ప్రజాప్రతినిధులు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 24వ డివిజన్ అధ్యక్షులు పందికొండ శివరాజ్ దంపతులు కనిష్ట పుత్రిక స్నిగ్ధ మొదటి పుట్టిన రోజు వేడుకలు ఆత్మీయులు, ప్రజాప్రతినిదుల మధ్య ఎస్ఎస్‌కే సమాజ్‌హాల్‌లో మంగళవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర డిప్యూటి మేయర్ రిజ్వాన షమీంమసూద్, స్థానిక కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని, శిరీష్, మాజీ మేయర్ గుండా ప్రకాష్, రాష్ట్ర నాయకులు తోట హరీష్ విచ్చేసి చిన్నారికి నూతన వస్త్రాలు సువర్ణ ఆభరణం బమూకరించి చిన్నారులను నిండు మనసుతో ఆత్మీయంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కేటీఆర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు గుండు విజయ్‌రాజ్ జన్మదినం సందర్భంగా నేడు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి హైదారాబాద్ ప్రగతిభవన్లోని తన కార్యాలయంలో రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కే.తారకరామారావును కలిసిన సందర్భంగా మంత్రి కేటిర్ గుండు విజయ్‌రాజ్‌కు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి



**కొడకండ్ల, మే9 ప్రభాతవార్త :** మండలంలోని రామవరం గ్రామ క్లస్టర్‌లో రెండవ విడత ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించిన రాష్ట్ర పంచాయిారాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈసందర్భంగా మంత్రి కుట్టు శిక్షణలో జరుగుతున్న తీరుతెన్నులను తెలుసుకున్నారు. అనంతరం హాజరుపట్టికను పరిశీలించారు. శిక్షణ మంచిగా జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో మంత్రి కొద్దిసేపు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిందెరామోజీ, స్థానిక సర్పంచ్ మందుల శిరీష, మండల యూత్ అధ్యక్షుడు దశగాని సతీష్‌గౌడ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వంత పాడుతున్న చైర్మన్ అధికారులు



**ప్రభాతవార్తప్రతినిది, మహబూబాబాద్:** మహబూబాబాద్ మున్సిపాల్టీకి సియం నిదులు (ఎస్‌డిఎఫ్) 50కోట్లు అబివృద్ధి పనులు నిదులపై ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఏకపక్ష వైఖరికి మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అదేవిదంగా మున్సిపల్ అదికారులు వంతపాడుతున్నారని కౌన్సిలర్లు అరోపించారు.వారి తీరును నిరసిస్తూ బిఅర్ఎస్,కాంగ్రెస్ ,సిపిఐ,సిపియం కౌన్సిలర్లు మంగళవారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవిందర్ రావును తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు.ప్రతివార్డుకు కోటి కెటాయించాలని విలీనగ్రామాల వార్డులకు అదనంగా ఇవ్వాలని కోరారు.50కోట్ల ఎస్‌డిఎఫ్ నిదులను సమన్వయం,ఏకబిప్రాయంతో కెటాయించి వినియోగించాలని కాంగ్రెస్ సిపిఐ సిపియం ఫ్లోలీడర్లు బి అజయ్‌సారథి,వెన్నం లక్ష్మారెడ్డి,సూర్నపు సోమయ్య, బిఅర్ఎస్ కౌన్సిలర్లు ఎడ్లవేణులు ఎమ్మెల్సీనీ కోరారు.ఇంకా వినతిపత్రం ఇచ్చినవారిలో కౌన్సిలర్లు బి నీరజరెడ్డిదర్మన్న ,దండేబోయిన బుజ్జివెంకన్న, పోతురాజు, కోడినాగలక్ష్మి శ్రీనివాస్ ,అరెంపుల విజయమ్మ, భూక్యాశ్రీను, భూక్యాహరిసింగ్ ,తాళ్లపల్లి జగన్, బానోత్ పద్మ సీతారాం, భూక్యాసునీత రవికుమార్,నిమ్మల శ్రీను తదితరులు ఉన్నారు.

## కార్పోరేట్ కళాశాలల ఎంపికకు ధరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్, మే9, ప్రభాతవార్త**

2023-24 విద్యాసంవత్సరానికి కార్పోరేట్ ప్రవేశ పథకంలో భాగంగా ఉత్తమ కళాశాలలను ఎంపిక చేయడానికి ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జిల్లాస్థాయి కమిటీ ద్వారా ఎంపిక చేసిన కళాశాలలకు కేటాయించడం జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం ఎంసెట్ కోచింగ్ ఫ్రీగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగలవారు ఈ నెల 15వరకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## టూరిజం ప్రాజెక్టు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** టూరిజం ప్రాజెక్టు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకుర్తి, బమ్మెర, వల్మిడి అభివృద్ధి పనులపై అదనపు కలెక్టరన ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టూరిజం అభివృద్ధి పనులు బమ్మెర, పాలకుర్తి, వల్మిడి గ్రామాలలో దేవాలయ అభివృద్ధి పనులు, కళ్యాణ మండపం, అంతర్గత రోడ్లు, గెస్ట్‌హౌస్, హోటళ్లు, ఆలయ పరిసరాల్లో ప్రజల సౌకర్యార్థం ప్రతిపాదించిన పనులను వెంటనే పూర్తిచేయాలని టూరిజం రోడ్ల భవనాలు, దేవాదాయ శాఖ సంబంధిత కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే ఆలయ ప్రాంగణంలో ప్లాంటేషన్ పనులు నిర్వహించాలని అన్నారు. త్వరలో టూరిజం ప్రాజెక్టులను ప్రారంభించనున్న నేపథ్యంలో పనులు మరింత వేగవంతంగా పూర్తిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేందర్‌రావు, ప్రొ.పాండురంగారావు, ఆర్ అండ్ బి ఈ హుస్సేన్, గోపాలరావు, నరసింహారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వరంగల్ తూర్పులో షాదీముబారక్ చెక్కుల పండుగ

**- ప్రజల అండతో నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం**

**-20వ డివిజన్‌లో 2 కోట్ల 60లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని**



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: వరంగల్ తూర్పు నియోజకవర్గం 21వ డివిజన్‌లో షాదీముబారక్ చెక్కుల పంపిణీతో మైనార్టీల ఇండ్లలో కేసిఆర్ బాసటగా నిలిచారని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన 100మందికి కోటి పదకొండు వేల ఆరువందల రూపాయల విలువగల 100 చెక్కులను లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను డివిజన్ తాజ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై ఎమ్మెల్యే నన్నపునేని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో భాగంగానే నియోజకవర్గంలో 20వ డివిజన్లు నేడు 2 కోట్ల 60లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపనే చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌కు తూర్పు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందని అందుకే మనకు అత్యధిక నిధులు కేటాయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా తాను రాజకీయాల్లోకి వచ్చానని అందుకు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం వరంగల్ ములుగు రోడ్డు సమీపంలో వెంకటేశ్వర గార్డెన్‌లో జరిగిన మార్గం ధర్మదేవ్ కుమార్తె వరుదిని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, మహమ్మద్ పురానరున్, సురేష్‌జోషి, బాలిన సురేష్, ఆకుతోట తేజస్వి, శిరీష్, ఒని భాస్కర్, 22వ డివిజన్ ఇంచార్జి మావురపు గీత విజయ్, భాస్కరరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముస్లిం పెద్దలు, మైనార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, ప్రముఖ వ్యాపారవేత్త మల్లారెడ్డి జీటీపీ అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్‌గౌడ్, డివిజన్ ఇంచార్జి మహ్మద్ ఇక్బాల్, డివిజన్ ఇంచార్జి దుబ్బ శ్రీనివాస్, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# అధికారం కోసం రాజకీయ పోరాటం అనివార్యం

**పార్టీలకు అతీతంగా బిసిలు ఏకీకృతం కావాలి**

**రాజకీయంగానే రాజ్యాధికారం దక్కుతుంది**

**బిసిలు రాజకీయ పోరాటంకు సిద్ధంగా ఉండాలి**

**వరంగల్ తూర్పు బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్‌బాబు**



వరంగల్ ప్రభాతవార్త మే 10: గ్రేటర్ వరంగల్ మహానగరం తూర్పు నియోజకవర్గంలోని దేశాయ్‌పేటలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక సమావేశం ప్రముఖ న్యాయవాది బిసి నాయకులు అల్లం నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీమంత్రి వర్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, ప్రొ:మురళీ మనోహర్, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిసి సంఘం ఉమ్మడి జిల్లా, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్, కెయుజాక్ చైర్మన్ తిరుపతి యాదవ్, బిసి మేధావుల ఫోరం అధ్యక్షులు చింతం ప్రవీణ్, పెరిక సంఘం అధ్యక్షులు చింతల అనిల్, వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు ప్రముఖులు పాల్గొన్నారు. ఈటెల రాజెందర్ మాట్లాడుతూ: బిసిలు ఏకతాటిపైకి వచ్చి బిసిల అస్తిత్వం ఆర్థిక రాజకీయ పురోగతి కోసం పాటుపడాలని దేశంలో ఎన్నో రాష్ట్రాల్లో బిసిలు రాజ్యాధికారం సాధించారన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం ఏ రాష్ట్రంలో జరగని ఉద్యమాలు పోరాటాలు తెలంగాణలో జరిగినట్లు తెలంగాణ చరిత్ర చెబుతుందని అన్నారు. తెలంగాణలో మెజారిటీ ప్రజల ఓట్లను నోట్లతో కొంటూ అధికారం చేజిక్కుంచు కుంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రోడ్డున పడే వరకు తీసుకు వచ్చారని బిసిల కుల వృత్తులను ఆర్థికంగా రాజకీయంగా నిర్వీర్యం చేస్తున్న పాలకులకు రానున్న రోజుల్లో బిసిలు గుణపాఠం చెప్పాలని అన్నారు.

**ప్రో: మురళీ మనోహర్ మాట్లాడుతూ:** బిసిలు గత తొమ్మిది సంవత్సరాల పాలనపై మేధమదనం చేయాల్సిన అవసరం ఉందని విద్యా వైద్యం సంసదకి బిసిలు దూరం అవుతున్నారని అన్నారు. బిసిలు ఏకతాటిపైకి వచ్చి రాజ్యాదికారం వైపు అడుగులు వేయాల్సిన సమయం వచ్చిందని ఇలాంటి రౌండ్ టేబుల్ సమావేశాలు రాష్ట్రంలో అన్ని జిల్లాలో నిర్వహించి బిసి ముఖ్యమంత్రిని సాధించు కోవాలని అన్నారు.

**కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ:** తెలంగాణ మలి దశ ఉద్యమంలో బిసిలు రాజ్యాధికారం కోసం ఐక్య పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. స్వరాష్ట్రంలో ఎక్కువగా బిసిలే నష్టపోయారని గతంలో చేసిన సమగ్ర సర్వేరిపోర్టు బయట పెడితే కెసిఆర్ బండారం బిసిల సంఖ్యా బలం బయట పడుతుందని అన్నారు. బిసిల్లో పేరొందిన చేనేత, మంగలి, చాకలి, వడ్డెర, నాయిబ్రాహ్మణ, మేదరి, కమ్మరి, గౌడ, కుమ్మరి తదితర కులవృత్తుల వారు కలిసి కట్టుగా ఉండి అస్తిత్వాన్ని కాపాడుకోవాలని అన్నారు. గడీల పాలనలో మగ్గుతున్న తెంగాణను బిసిలు విముక్తి కోసం రాజకీయ పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని గొర్లు బర్లు ధోబీ చేపల ప్రలోభాలకు లొంగకుండా బిసి ముద్ద బిడ్డా దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడి అడుగు జాడల్లో నడిచి రాజ్యాధికారం తెలంగాణలో దక్కించు కోవాలని అన్నారు.పార్టీలకు అతీతంగా బిసిలు అధిక సంఖ్యలో పాల్గొనడం నిర్వాహకులు అల్లం నాగరాజును ముక్త కంఠంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రత్నం సతీష్ షా, డా.వన్నాల వెంకటరమణ, సముద్రాల పరమేష్, పిట్టల కిరణ్, కనుకుంట్ల రంజిత్, బారం హరిశంకర్, ఖైరి శ్యాం సుందర్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, ఆడెపు వెంకటేష్, గోకె వెంకటేష్, కోట సతీష్, బండి సుజాత, కాను శిల్ప, కోమాకుల నాగరాజు, మాచర్ల ధీన్‌దయాల్ అన్ని కుల సంఘాల నాయకులు మేధావులు ప్రముకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సిఎం కప్ క్రీడోత్సవాలు ఏర్పాటు

ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 10: మండల కేంద్రంలోని స్థానిక కార్మెల్ కాన్వెంట్ పాఠశాలలో ఎంపిపి శ్రీమతి మేకల స్వప్న అధ్యక్షతన సిఎం కప్ 2023 బెస్ట్ ప్రైస్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ 2023 మండల స్థాయి పోటీలు ఈ నెల 15నుండి 17వరకు మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు పురుషులు 15సంవత్సరాల నుండి 36సంవత్సరాల వయసు కలిగిన అథ్లెటిక్, వాలీబాల్, కబడ్డీ, కోకో, ఫుట్‌బాల్ క్రీడాకారులు తమ వ్యక్తిగత టీంల ద్వారా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈనెల 12లోపు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ గ్రామస్థాయి మండల స్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి ఆపై రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.రవిందర్ రెడ్డి, ఎంపిడివో టి.సునీత, ఎంఈవో ఈసరి రవిందర్, ఎస్సై జె.పరమేష్, ఎంఎల్‌వో మనోహర్ నాయక్, పిడిటి బాల మురళి కృష్ణ, వివిద పాఠశాలల పిఇటిలు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## సిఎం కప్ మండల పోటీలకు ఆహ్వానం



భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 10: మండల స్థాయి క్రీడాకారుల నుండి సిఎం కప్ పోటీలకు ధరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ఎంపిడిఓ ఎల్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ 2023 మండల స్థాయి పోటీలు ఈ నెల 15నుండి 17వరకు మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు పురుషులు 15సంవత్సరాల నుండి 36సంవత్సరాల వయసు కలిగిన అథ్లెటిక్, వాలీబాల్, కబడ్డీ, కోకో, ఫుట్‌బాల్ క్రీడాకారులు తమ వ్యక్తిగత టీంల ద్వారా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈనెల 12లోపు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ గ్రామస్థాయి మండల స్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి ఆపై రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 10:



ఎల్కతుర్తి మండల కేంద్రంలో హనుమాన్ శోభాయాత్ర హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రకు ముఖ్య అతిదిగా రాష్ట్ర మాజీ హౌజ్‌బోర్డ్ చైర్మన్ శ్రీరామ్ చక్రవర్తి, అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు చిరంజీవి, మాజీ సర్పంచ్ గోలి రాజేశ్వర్ రావు, ప్రదాన కార్యదర్శి కోరె కార్తీక్, నాయకులు శ్రీపతి మధుకర్, పెరుగు మధు, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు గొడిషాల వినయ్ గౌడ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి అంచనగిరి వెంకటరమణ, బిజెవైఎం నాయకులు కొమ్మిడి శ్రావణ్ రెడ్డి, హనుమాన్ భక్తులు గ్రామ మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ ప్రభుత్వ భూములు పరిరక్షించాలి

**పరిరక్షణ జెఎసి కమిటి డిమాండ్**

హసన్‌పర్తి ప్రభాతవార్త మే10: మండల కేంద్రంలోని ఎల్లాపూర్ ప్రభుత్వ భూములను పరిరక్షించాలని మండల పరిరక్షణ జెఎసి కమిటి డిమాండ్ డిమాండ్ చేసింది. బుధవారం వారు మాట్లాడుతూ సర్వేనంబర్ 246లో గల రెండు ఎకరాల పదహారు గుంటల ప్రభుత్వ భూమి కబ్జాపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. వెంటనే కలెక్టర్ ఆర్డివోకు, మండల ఎమ్మార్వో బండి నాగేశ్వర్ రావుకు విచారణకై ఆదేశించారని అన్నారు. ఎల్లాపూర్ చేపల బావికై గ్రామస్తులతో 1973లో అప్పటి ఇండస్ట్రియలిస్ట్ సుబ్రహ్మణ్యం చేపల బావిని ప్రారంభించారని ఇప్పుడు కొందరు అడ్డదారిలో దుర్వినియోగం చేసి కోట్లకు పడకెత్తారని అన్నారు. సంబంధించిన ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి గ్రామస్తులకు చెందాల్సిన ఆస్తులను తిరిగి ఇప్పించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



జనగామ వార్త

# గ్రామదేవతల ఉత్సవానికి హాజరైన ఎమ్మెల్సీ కడియం

రఘునాథపల్లి, మే9 ప్రభాతవార్త : గ్రామదేవతల పండుగను పురస్కరించుకుని నూతనంగా నిర్మాణం చేపట్టిన దుర్గామాత రేణుక ఎల్లమ్మ దేవాలయాలను మంగళవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సందర్శించి విజయ దుర్గామాత, రేణుక ఎల్లమ్మ అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి ప్రజలను పాడి పంటలు, పిల్లాపాపలతో చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం గ్రామ దేవతల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ ఎమ్మెల్సీ శ్రీహరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా రైతుసమన్వయ సమితి సభ్యుడు మారజోడు రాంబాబు, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం మణికంఠ, కంచనపల్లి ప్యాక్స్ చైర్మన్ రవీందర్, మండల రైతుసమితి కోఆర్డినేటర్ గొరిగె రవి, మాజీ జడ్పీటీసీ బానోతు శారద, మాజీ ఎంపీపీ దాసరి అనిత, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, గవ్వాని నాగేశ్వర్‌రావు, శ్రవణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి




పాలకుర్తి, మే9 ప్రభాతవార్త : టీఎస్ యుటీఎఫ్ పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యుటీఎఫ్ పూలే అధ్యక్షన కేంద్రం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరాలంటే ఆంగ్లంలో కమ్యునికేషన్ స్కిల్స్ తప్పనిసరి కాబట్టి విద్యార్థులు ఆంగ్లంలో కమ్యునికేషన్ స్కిల్స్ పెంచుకోవడానికి శిక్షణ తరగతులను ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులకు వేసవికాలంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వి.యాకాంతరావు, టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, మండల టీఎస్ యుటీఎఫ్ అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్.రమేష్, అకాడమిక్ సెల్ కన్వీనర్ తోట వెంకట్, మండల నోడల్ ఆఫీసర్ కనకయ్య, పీజీహెచ్‌ఎం పి.నర్సయ్య, ఎం.రామ్మోహన్‌రావు, జయప్రకాష్, కె.శ్రీనివాస్, యాదగిరి, కనకయ్య, విక్రమ్, నర్సయ్య పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్దలతో రేణుకా ఎల్లమ్మదేవతకు బోనాలు



రఘునాథపల్లి, మే9 ప్రభాతవార్త : గ్రామదేవతల పండుగను పురస్కరించుకుని ఏడవరోజు మంగళవారం మండలకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో గల రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద బైండ్ల పూజారులైన మారపాక కుమారస్వామి, మారపాక దుర్గాప్రసాద్ బృందం ఆధ్వర్యంలో అంతకుముందు పుట్టమన్ను కమ్మి, మంగళవారం ఆలయ ప్రాంగణంలో అశేష భక్తజన సందోహం నడుమ పెద్దపట్నంవేసి రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం జరిపించారు. గ్రామంలోని మహిళలు అంత్యత భక్తిశ్రద్దలతో డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పూనకాలతో అమ్మవారికి బోనాలు తీసుకవచ్చి ఆలయ ప్రాంగణంలో పెట్టి మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పోకల శివకుమార్, నిర్వాహకులు బొల్లం మణికంఠ, ఎంపీటీసీ పెర్ని ఉషరవి, పొరెడ్డి రాఘవరెడినడ, సిహెచ్.శ్రీహరి, మర్యాల వెంకట్‌రెడ్డి, శత్రాసి రాములు, శ్రీనివాస్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, కల్వగూరి ప్రభాకర్, నాగేష్, వెంకటయ్య, మల్లాజి, రంగురాజు, అన్వేష్, హరీష్ మధు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి అవార్డులు ఎవరివల్ల వచ్చాయో మంత్రి గుర్తుతెచ్చుకోవాలి



దేవరుప్పుల, మే9 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జీపీ కార్యదర్శుల నిరసన దీక్ష మంగళవారం 12వ రోజుకు చేరింది. ఈసందర్భంగా ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని, తమను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించే వరకు సమ్మె విరమించేది లేదని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఇందులో భాగంగా సమ్మెచేస్తున్న జీపీ కార్యదర్శులకు బీజేపీ రాష్ట్ర నాయకులు లేగరామ్మోహన్‌రావు మద్దతుగా నిలిచి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యదర్శులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే అక్కడ సీఎంకేసీఆర్, ఇక్కడ మంత్రి దయాకర్‌రావు విందులు వినోదాలు చేసుకుంటు వారి హక్కులను కాల రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే రాష్ట్రానికి 19అవార్డులు వచ్చాయని ఢిల్లీలో గొప్పలు చెప్పుకుంటున్న మంత్రి దయాకర్‌రావు అవార్డులు ఎవరివల్ల వచ్చాయో ఒక్కసారి గుర్తుచేసుకోవాలని, బీజేపీ పార్టీ పంచాయతీ కార్యదర్శుల పక్షాన ఉండి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, మండల అధ్యక్షులు భాగాల నవీన్‌రెడినడ, కార్యదర్శులు అమరేందర్, అనిల్, రాంబాబు, ఫర్హానా, నాగరాణి, సంధ్యారాణి, అశ్విని పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ విద్యార్థులు టాప్

జనగామ, మే9 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో జనగామ జిల్లాకేంద్రానికి చెందిన మైనార్టీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో దుందుబి మోగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మహ్మద్ నజీర్ 961, బైపీసీలో మహ్మద్ యాకూబ్‌పాషా 935 మార్కులు సాధించగా, ఎంపీసీ మొదటిసంవత్సరంలో మహ్మద్ అన్వర్‌పాషా 461, బైపీసీలో బానోతు అనిల్ 394మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో మరో ఏడుగురు విద్యార్థులు 900మార్కులకు పైగా, మొదటి సంవత్సరంలో ఎనిమిది మంది విద్యార్థులు 400పైగా మార్కులను కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సయ్యద్ ఇస్మాయిల్, కళాశాల ప్రిన్సిపాల్ పోతు అనిల్‌బాబుతోపాటు పలువురు మైనార్టీ నాయకులు అభినందించారు.

## వడ్ల కొనుగోలు పరిశీలన



దేవరుప్పుల, మే9 ప్రభాతవార్త : మండలంలోని చిన్నమడూరులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్లకొనుగోలు కేంద్రాన్ని మంత్రి దయాకర్‌రావు సూచనల మేరకు కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైదం జోగేశ్వర్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల వర్షాలకు వడ్లు తడిసి మొలకెత్తిన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం రంగుమారిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తుందని వారు రైతులకు తెలిపారు.

## ఇంటర్‌లో సత్తాచాటిన గురుకుల విద్యార్థులు

పాలకుర్తి, మే9 ప్రభాతవార్త : ఇంటర్ ఫలితాల్లో మండలంలోని బాలికల గురుకుల పాఠశాల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు సత్తాచాటారు. మంగళవారం ప్రభుత్వం వెల్లడించిన ఫలితాలలో మండలకేంద్రంలోని వెలుగు బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఎంపీసీ ప్రథమలో భవాని 455 మార్కులు, కె.సుష్మ 453, బైపీసీలో పూజ 425, సమీరా 423, ద్వితీయసంవత్సరం ఎంపీసీలో కావ్య 979, అంకిత 959 మార్కులు సాధించగా, బైపీసీలో నికిత 971, శృతి 958మార్కులు సాధించారని, అదేవిధంగా కేజీబీవీ పాఠశాల కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరంలో డి.శ్రావణి 445, బైపీసీలో స్పందన 412మార్కులు సాధించగా, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో మాళవిక 93తమార్కులు, బైపీసీలో 939మార్కులు సాధించారని ఆయా పాఠశాల ప్రిన్సిపాలన్స అనుముల లక్ష్మీ, నవీన్ తెలిపారు.

## కొనసాగుతున్న జీపీ కార్యదర్శుల సమ్మె



పాలకుర్తి, మే9 ప్రభాతవార్త : జీపీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్యదర్శులను చేపట్టిన సమ్మె మంగళవారం 12వ రోజుకు చేరింది. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని, తమను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించే వరకు సమ్మె విరమించేది లేదని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సంఘం మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు యుగేందర్, మహేష్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, శ్రీకాంత్, రాజు, అనూష, సతీష్, సాంబరాజు, శేఖర్, జయశ్రీ పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

# పది ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

**చెన్నారావుపేట, మే 10, ప్రభాతవార్త**

పదో తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. ఈ మేరకు బుధవారం విడుదలైన పది పరీక్షా ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలల కంటే బిన్నంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఈ మేరకు వివరాలను ఎంఇవో రత్నమాల వివరించారు. మొత్తం మండలంలో 339మంది విద్యార్థుల్లో 182మంది బాలురు, 130మంది బాలికలు మొత్తం 316 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అత్యధికంగా మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కాసాని గణేష్, మోడల్ పాఠశాల విద్యార్థులు ఎం.అశ్విత, కే.భరణి, సిద్దార్థ హైస్కూల్ విద్యార్థులు బి.ప్రేమ్ సింగ్, ఎం.సందీప్, బి.వర్షితలు 9.7 పీజీఏ సాధించారన్నారు. అలాగే స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల గురుకులంలో ఎం.సిరి, ఎస్.ఐశ్వర్య8.5, అలాగే అమీనా బాద్ పాఠశాలలో వేమునూరి కీర్తన 9.5, పర్వతగిరి శృతి 9.5, కూనమల్ల అక్షయ 9.3, బోడ మణిదీపిక 9.3 మాదాసి హైజాక్ పాల్ 9.2, దారావత్ సింధూజ, 9.2 దారావత్ ఉదయ్‌కిరణ్, పడిదెం నేహితలు 9.0 చొప్పున జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. అలాగే కస్తూర్బాగాంధీ బాలికల గురుకులంలో మెరుగైన ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు.

## అంధత్వాన్ని నిర్మూలించడమే కేసీఆర్ ధ్యేయం



**దేవరుప్పుల, మే10 ప్రభాతవార్త :**

తెలంగాణలో ఎలాంటి కంటి సమస్యలు లేకుండా అంధత్వాన్ని నిర్మూలించడమే రాష్ట్ర సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం అన్నారు. బుధవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ప్రేమసదనం అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్న వారికి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు బ్రహ్మాచారి, సంతోష్, కంటివెలుగు క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డా.ఏల అనిల్‌కుమార్, అఫ్తాల్మిక్ ఆఫీసర్ బొబ్బిలి, క్యాంపు సూపర్‌వైజర్ భాగ్యశ్రీ, డాటాఎంట్రీ ఆపరేటర్ మేడ బద్రి, ఏఎన్ఎం సరిత, ఆశ వర్కర్లు శ్రీలత, ప్రేమలత, సునీత, ఉమ, అంగన్‌వాడీలు సువర్ణ, అన్నపూర్ణ, యాకమ్మ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శు లపై దాడి చేయడం సిగ్గుచేటు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి**



**ములుగు, మే 10, ప్రభాతవార్త :**

జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై బిఆర్ఎస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. బిజెపి కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 13 రోజుల నుండి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతి యుతంగా చేస్తున్న నిరసనలో బిఆర్ఎస్ నాయకులు దాడి చేయడం సరికాదని, వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి, మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, భూక్య జవహర్ లాల్, బిజెపి సీనియర్ నాయకులు అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, సిద్ధార్థ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల గ్రామ జడ్పియస్‌యస్ విద్యార్థికి ఉత్తమ జీపీఏ

**నర్సంపేట, మే 10, ప్రభాతవార్త**



మండలంలోని గురిజాల గ్రామ జడ్పియస్‌యస్ పాఠశాలకు చెందిన శ్రీరామోజు శ్రీకృష్ణ నర్సంపేట మండల స్థాయిలో ప్రథమ స్థానం, జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో 9.7 జిపిఏ సాధించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీకృష్ణ ప్రథమ స్థానం సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ గొడిశాల మమత సదానందంగౌడ్ అభినందనలు తెలియజేసి సంతోషం వ్యక్తం చేశారు. ప్రథమ స్థానం సాధించడానికి విద్యార్థుల వెన్నంటి ఉండి. ఎప్పటికప్పుడు వారి యొక్క ప్రతిభను వెలికి తీయడంలో ముందున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి కూడ అభినందనలు తెలియజేశారు.

## పదో తరగతి ఫలితాల్లో గౌతమి విద్యార్థుల విజయభేరి



**నెక్కొండ, మే 10, ప్రభాతవార్త**

పదో తరగతి ఫలితాల్లో గౌతమి విద్యార్థులు విజయబేరి మోగించారు. బుదవారం విడుదలైన పది ఫలితాల్లో గౌతమి విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 10/10 జీపీఏతో యు.రితిక, 9.8/10 జీపీఏతో యండి అఫ్రీడ్, 9.7/10 జీపీఏతో యస్ విశాల్, కే. వివేక్. 9.5, యం.కావ్య9.5 జీపీలు సాధించి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ప్రిన్సిపాల్ అనంతుల కల్పనా, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## జేపీఎస్‌లపై దాడులు హేయమైన చర్య

**బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి**



**ములుగు, మే 10, ప్రభాతవార్త :**

జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై దాడులు హేయమైన చర్యగా ప్రజా సంఘాల జేఏసి ములుగు జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ లు అన్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని శాంతి యుతంగా నిరసన చేస్తున్న వారిపై బిఆర్ఎస్ నాయకులు తీన్మార్ మల్లన్న టీం సభ్యులని దాడులకు దిగడం సరికాదని ఆయన తెలిపారు. దాడికి బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



**దేవరుప్పుల, మే10 ప్రభాతవార్త :**

జీపీ కార్యదర్శులు ఓపీయస్‌ల శాంతియుత నిరవధిక సమ్మె బుధవారం 13వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా సమ్మెకు ఎస్ఎస్ఎఫ్ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో పనిచేస్తున్నటువంటి జీపీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో రాగల్ల ఉపేందర్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు గుర్రం శ్యాంసన్, తమ్మెల రవీందర్, రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనరన పైసా రాజశేఖర్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు చక్రపాని పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సోమశేఖర శతాకావిష్కరణ

**పాలకుర్తి, మే10 ప్రభాతవార్త :**

క్రీ.శే.ముదిగొండ విరూపాక్షయ్య రచించిన శ్రీసోమశేఖర శతకాన్ని మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సుమారు వందేళ్ల క్రితం నాటి శతకాన్ని వెలికితీసి సంపాదకులుగా వ్యవహరించిన డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ కృషి చేసిన శ్రీ సోమేశ్వర శతకావిష్కరణను ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్యశర్మ బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతంలో అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించిన కవులు, రచయితలున్నారని వారు అన్నారు. పాలకుర్తి, బమ్మెర, వల్మిడి క్షేత్రాలను పర్యటన కేంద్రంగా తీర్చిదిద్దడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్రస్థాయి సాహిత్యసదస్సు నిర్వహించడంలో శ్యాంప్రసాద్ సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాకాంతరావు, పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జక్కుల రవీందర్, వీరమనేని వెంకటేశ్వరరావు, మామిండ్ల రమేష్ రాజా, జిలకర వెంకన్న, సాయి సందీప్, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన టిఎస్ఈడబ్ల్యూఐడిసి

**ములుగు, మే 10, ప్రభాతవార్త :**

మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ పాఠశాలలో జరిగిన పనులను తెలంగాణ రాష్ట్ర ఎడ్యూకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఓరుగంటి సునందను, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రణితలను ఆయన అభినందించారు. అనంతరం శ్రీధర్ రెడ్డి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్ఎంసి చైర్మన్ సామల సుహాసిని, నోడల్ అధికారి ప్రభాకర్, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తగా పనిచేస్తా:

**–చంద కుమారస్వామి**

**ములుగు రూరల్ ప్రభాతవార్త:**

మల్లంపల్లి గ్రామసర్పంచ్ చంద కుమార్‌స్వామి బీఆర్ఎస్ పార్టీ ఆదేశానుసారం మాత్రమే పని చేశానే తప్ప ఏనాడూ ఇసుక క్వారీలు, ఎర్ర మట్టి క్వారీల యజమానుల, ఎక్కడి నుండి ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, కొంతమంది గిట్టని వారు నాపై లేనిపోని అబండాలు వేస్తున్నారు అని, అవి సరికాదనీ నేను బీఆర్ఎస్ పార్టీలో కనీసం కార్యకర్తగానైనా కొనసాగుతానని ఒక ప్రకటనలో తెలియజేశారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# వేజ్‌బోర్డు జాప్యంతో కార్మికులకు నష్టం

కోల్‌బెల్ట్, మే10, ప్రభాతవార్త

వేజ్‌బోర్డు జాప్యంతో పాటు డీపీ గైడ్‌లైన్స్ మూలంగా అధికారులకు, కార్మికులకు మద్య వేతనాల వ్యత్యాసం వస్తుందని సీఐటియు భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను కలసి మాట్లాడారు. ఇప్పటికే వేజ్‌బోర్డు పరిష్కారం కావల్సి ఉండగా జాప్యం జరగటం వలన కార్మికుల వేతనాలు, అలవెన్స్‌ల విషయంలో నష్టం జరుగుతుందన్నారు. కోలిండియా యాజమాన్యం పూర్తిస్థాయి సమావేశాలు నిర్వహించి వేతన ఒప్పందంను అమలు చేయాలన్నారు. మరో వైపు కోలిండియా పరిధిలోని కోల్‌బ్లాక్‌లను వేలం వేయటం కోసం బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. కార్పోరేట్లకు అనుగుణంగా కార్మిక చట్టాలను మార్చి చట్టబద్దత లేని



లేబర్‌కోడ్‌లను తయారు చేసి అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఈ విషయంలో కార్మిక వర్గం దృష్టి సారించాలన్నారు. ఆదాయపుపన్నును రద్దు చేయకుండా కోలిండియాలో అలవెన్స్‌లను సింగరేణిలో అమలు చేయటం లేదని ఆరోపించారు. సింగరేణిలో మారుపేర్ల విషయంలో యాజమాన్యం సర్క్యూలర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు నారాయణ, శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్

భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. పాఠశాలకు చెందిన నిమ్మతి శ్రీసాయి శివాని 10 జీపీఏ సాధించగా ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్ కుమార్ అభినందించారు. వార్షిక ఫలితాల్లో అత్యదిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాద్యాయులు అభినందనలు తెలిపారు.

## ఈఎంఆర్ సంస్థ ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకోవాలి

భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈఎంఆర్ఎస్ఐ 102 సంస్థలో ఉద్యోగాలకు ఈనెల 11వ తేదీలోపు ధరఖాస్తులు చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శివకుమార్, జిల్లా ప్రతినిధి ఎం నరేష్ విడుదల చేసిన ప్రకటనలో కోరారు. 10వ తరగతి పాస్ అయి 23 నుండి 35 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలని, ఎల్ఎంవి కలిగి కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, అధ్యర్థులు తమ సర్టిఫికెట్‌ల జిరాక్ట్ సెట్‌లను ఇంటర్వ్యూకు తీసుకురావాలని, వివరాలకు 9121232224, 9154269788 నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

## సాప్‌లో వివరాలు పొందుపరచాలి

భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త



సింగరేణి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల మస్టర్లను సాప్‌లో పొందుపరచాలని డీజీఎం ఐటి హరిశంకర్ పర్సనల్ విభాగంకు చెందిన అధికారులకు సూచించారు. జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అద్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో హరిశంకర్ మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికుల వివరాలు, నామినేషన్ తదితర వివరాలు ఇక నుండి మాన్యువల్‌గా కాకుండా సాప్‌లో ఎంట్రీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జిఎల్ ప్రసాద్, డివైసీఎంఒ డాక్టర్ పద్మజ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బి శ్యాంప్రసాద్, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్ట్ నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ రాష్ట్ర అద్యక్షుడు జి భాస్కర్ అద్యక్షతన బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అద్యక్షుడుగా జాలిగం రాజు, ఉపాద్యక్షుడుగా సయ్యద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శిగా బండ మోహన్, కోశాధికారిగా కారుకూరి సతీష్, సహాయ కార్యదర్శిగా దండుగుల అశోక్, ప్రచార కార్యదర్శిగా తోట చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.



## మైనార్టీ రుణాల కోసం ఇంటర్వ్యూలు

భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త

మైనార్టీ కార్పోరేషన్ ఆద్వర్యంలో 2022=23 ఆర్థిక సంవత్సరంకు గాను ఓబియంయంయస్‌లో ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న క్యాటగిరి 1,2 నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి రుణాల అందించటం కోసం ఈ నెల 15న ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందని మన్సిపల్ కమీషనర్ అనిల్‌కుమార్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బ్యాంకర్‌లచే ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నందున ధరఖాస్తు చేసుకున్న వారంతా అప్లికేషన్ ఫాం, పాస్‌పోటో, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంకు బుక్, కులం, ఆదాయం, నివాస దృవీకరణ పత్రాల జిరాక్స్‌లతో హాజరు కావాలని కోరారు.

## 10వ తరగతి ఫలితాల్లో జిల్లా 5వ స్థానం

భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త

10వ తరగతి వార్షిక ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా 5వ స్థానంలో నిలిచింది. జయశంకర్ జిల్లాలో 3647 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 3451 మంది ఉత్తీర్ణత సాధించి 94.63 శాతం నమోదు చేయటం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్మునాయక్ వెల్లడించారు. జిల్లాలో 3647 మంది పరీక్షలు రాయగా అందులో బాలురు 1832 మందికి 1724, బాలికలు 1815కు గాను 1727 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, బాలురు 94.1, బాలికలు 95.15 శాతం నమోదు చేశారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు జూన్ 14 నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫేయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా జూన్ 14 నుండి నిర్వహించే పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు సంబందిత పాఠశాలలకు చెల్లించాలని వారు పేర్కొన్నారు.

## రెగ్యూలర్ పత్రాలను అందజేసిన డిఎంఅండ్‌హెచ్ఓ

భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటివల కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యూలర్ చేయగా వారికి బుధవారం వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న 23 మందికి ఉత్తర్వులను అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ దనసరి శ్రీరాం 23 మంది కాంట్రాక్ట్ కార్మికులకు క్రమబద్దీకరణ ఉత్తర్వులను పంపిణీ చేశారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో 17 మంది హెల్త్ అసిస్టెంట్‌లు, ముగ్గురు లాబ్ లెక్నిషియన్‌లు, ముగ్గురు ఫార్మసిస్టులను రెగ్యూలర్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జివో జిల్లా అద్యక్షుడు బూరుగు రవి, ములుగు జిల్లా అద్యక్షుడు జ్ఞానేశ్వర్‌సింగ్, ఇతర నాయకులు ఆర్ శ్యాంప్రసాద్, టి రవీందర్, పరమేశ్వర్, గోపిక్రిష్ణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతగా జరిగిన ఎంజేపీ ప్రవేశ పరీక్ష

భూపాలపల్లిరూరల్, మే10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలల్లో 6,7,8 తరగతులలో మిగిలిన సీట్ల కోసం బుధవారం ప్రవేశ పరీక్ష నిర్వహించగా ఐదు కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించటం జరిగిందని కన్వీనర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్మునాయక్ వెల్లడించారు. ఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి మెరిట్ లీస్ట్ ప్రకారం సీట్లను భర్తీ చేయటం జరుగుతుందని తెలిపారు.

## కలెక్టరేట్ ముందు ఎంఆర్‌పిఎస్ ధర్నా

భూపాలపల్లిరూరల్, మే10, ప్రభాతవార్త



దళిత బందులో అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ ఎంఎల్ఎలను సస్పెండ్ చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అద్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ దళిత బందులో అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ ఎంఎల్ఎలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని గత కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగించినప్పటికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోనందున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగిందని వెల్లడించారు. దళిత బందు పథకంలో దళితుల నుండి డబ్బులు వసూలు చేయరాదని, అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించి ఎటువంటి చర్యలు లేవన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని విజయ్‌కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సురేష్, దోర్నాల భరత్, రవితేజ, చింతకుంట్ల కుమార్, శ్రీకాంత్, అంబాల వెంకటేష్, పూర్ణచందర్, గణపతి, రాజు, రాజ్‌కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా కొండగట్టుకు వెళ్లిన స్వాములు

భూపాలపల్లిరూరల్, మే10, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన హనుమాన్ మాలాధారులు కొండగట్టుకు పాదయాత్రగా బుధవారం బయలుదేరి వెళ్లారు. గొర్లవీడుకు చెందిన హనుమాన్ మాలాదారులు గాజే రవీందర్, బొమ్మ రవీందర్, తాటికొండ పూర్ణమాచారి, చీరాల మహేష్, తోట చంద్రయ్య, ఉప్పుల రమేష్, జడల సంపత్, తూపుకూరి హరీష్‌లు పాదయాత్రగా తరలివెళ్లారు.

# తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

**-ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్**

*మహబూబాబాద్, మే9, (ప్రభాతవార్త)*

ఇటీవల కురిసిన అకాల వర్షానికి మార్కెట్‌లో తడిసిన సరుకును కొంటామని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్‌తో కలిసి రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. రాష్ట్రముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రైతుల పక్షపాతి అని రైతులు కష్టించి పండించిన పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన నేను వారి వెన్నంటి ఉంటానని రైతులు అధైర్యపడొద్దని చెప్పారు. అకాల వర్షాల నేపథ్యంలో మార్కెట్‌కు వచ్చిన ధాన్యం తడవకుండా ఉండడానికి రైతులకు టార్పలిన్‌లు



అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో రైతు రాజ్యం నడుస్తుందని రాబోయే కాలంలో రైతులకు పెద్దపీట వెయనున్నరని హితవుపలికారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, మార్కెట్ వైస్‌చైర్మన్ గుండా రాజశేఖర్, యాళ్ల మురళీధర్‌రెడ్డి, బారాస నాయకులు తదితరులు ఉన్నారు. కాగా అనంతరం ఇటీవల గుండెపోటుతో మరణించిన ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్ కడుదుల జనార్దన్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

# పుణ్యక్షేత్రంలో అపవిత్రం-లాడ్జిలపై పోలీసుల దాడులు

**-పోలీసుల అదుపులో ఆరుగురు మహిళలు, ఆరుగురు పురుషులు-సంచలనంగా మారిన పోలీసుల సోదాలు**

*కురవి, మే9, (ప్రభాతవార్త)*

జిల్లాలోని పుణ్యక్షేత్రమైన భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయం సమీపంలోనే భక్తుల కోసం కొంతమంది ఇండ్లను అద్దెకు ఇచ్చుకుంటూ జీవనం కొనసాగిస్తుంటారు. ఈ క్రమంలోనే మరి కొంత మంది ఇండ్లనే లాడ్జీలుగా మార్చుకొని వ్యబిచార గృహాలుగా కార్యకలాపాలు నిర్వహిస్తు న్నారనే ఆరోపణల నేపథ్యంలో మండల కేంద్రంలోని లాడ్జిలపై మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ సిఐ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. కురవి



దేవస్థానం శివారు లాడ్జిలో పోలీసులు దాడులు నిర్వహించారు. మాజీ సర్పంచ్ బానోత్ తుకారంనాయక్ లాడ్జిపై దాడులు నిర్వహించగా ఆరుగురు మహిళలను, పురుషులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇతర లాడ్జి యజమాను లను కూడా మందలించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకో వాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఎస్సై రమేష్‌బాబు, కురవి ఎస్సై రామునాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొడుకును చంపిన తల్లి

*మహబూబాబాద్, మే9, (ప్రభాతవార్త)*

గత రెండు రోజుల క్రితం మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామంలో ఎండి.ఉమర్ మరణించిన కేసు విచారణలో మృతుడి తల్లి చంపినట్లు పోలీసులు మంగళవారం నిర్ధారించారు. సిఐ రమేష్ కథనం ప్రకారం.. మద్యానికి బానిసైన కొడుకు ఉమర్ రోజు తాగివచ్చి తల్లిని, కూతురుని కొడుతూ ఇబ్బంది పెడుతూ ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడవేయడంతో విసిగిపోయిన తల్లి కొడుకుని ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో రోకలిబండతో తలపై గట్టిగా కొట్టింది. దీంతో ఉమర్ అక్కడికక్కడే మరణించాడు. అట్టినేరం తమపై రాకూడదని శవాన్ని ఇంటిగేటు బయట పడవేసి ఎవరికి అనుమానం రాకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారించగా తల్లి,కూతురు తడబడడంతో అనుమానం వచ్చిన పోలీసులు లోతుగా విచారించారు. తల్లి రోకలిబండతో చంపినట్లుగా తేలడంతో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

*కమలాపూర్ (ప్రభాతవార్త) మే 09:*

కమలాపూర్ మండల కేంద్రంలోని శివాలయంలో యువ నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జన్మదినోత్సవాన్ని యువజన కాంగ్రెస్ ఆధ్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి పోడేటి బిక్షపతి మాట్లాడుతూ రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నతమైన స్థానంలో ఉండాలని, రాష్ట్ర రాజకీయాలలో ఒక యువ నాయకుడుగా ఉన్నతమైన స్థానంలో ఉండాలని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి జిల్లాలో పనిచేస్తున్న అందరికీ ఆదర్శప్రాయుడు అప్పుడు అని గుర్తు చేశారు. పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండాలని శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కన్నూరు మాజీ ఉపసర్పంచ్ నల్లని సురేష్, శ్రీరాముల పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు తాటిపాముల రాములు, యువజన కాంగ్రెస్ నాయకులు జనగాని శివకృష్ణ, ఒర్సు తిరుపతి, వెంకన్న, శివ, చారి, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్‌లో శ్రమదాన నిర్వహించిన కమాండెంట్

*మామునూర్ (ప్రభాతవార్త) మే 09:*



వరంగల్ జిల్లా మామునూర్ పోలీస్ క్యాంపు నాలుగో బెటాలియన్ ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చటానికి శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగో బెటాలియన్ కమాండెంట్ సింధూ శర్మ ఐ.పీ.ఎస్, బెటాలియన్ లోని అధికారులు సిబ్బందితో కలిసి బెటాలియన్ ఆవరణలోని ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వలన విపరీతమైన భూ కాలుష్యం సంభవిస్తుందని, విధిగా ప్రతి ఒక్కరు బెటాలియన్ పరిసరాలు పరిశు భ్రంగా ప్లాస్టిక్ రహితంగా ఉంచడంలో తోడ్పడాలన్నారు. అత్యధికంగా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం అధికారులు సిబ్బందికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వేణుగోపాల్ రెడ్డి, జయరాం, ఆర్.ఐ లు శోభన్, పురుషోత్తం రెడ్డి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్ అశోక్, ఆర్ఎస్ఐ నాగరాజు బెటాలియన్ అధికారులు సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పిడుగుపడి వ్యక్తి మృతి

*బయ్యారం మే 9 (ప్రభాతవార్త):*



మండలంలోని గొల్లగూడెంకు చెందిన వెంకన్న పిడుపాటుకు మృతి చెందాడు. చెల్లబోయిన వెంకన్న (52) మంగళవారం తన చెలకలో వ్యవసాయపనులు చేస్తుండగానే ఉరుములతో కూడిన వర్షం రావడంతో తన చెలకలోనే ఉన్నమామిడి చెట్టుకిందకు పోయి ఉండగా పిడుగు పడి మృతి చెందాడు. మృతునికి భార్యఇద్దరు కుమారులు ఉన్నారు . వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోడి చిన్నవీరన్న సొసైటి సభ్యులు కేతమల్లు బండారు మల్లయ్యలు కోరారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి నలంద

*మహబూబాబాద్(నెహ్రూసెంటర్) మే 9 (ప్రభాతవార్త):*

ఐపిఇ 2023 ఫలితాలలో నలంద జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులతోపాటు ఇంటర్ ప్రథమ ,ద్వితీయ సంవత్సరంలో అత్యధిక శాతం ఉత్తీర్ణతను సాధించారని కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ ప్రిన్సిపాల్ జి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులు బైపిసి విభాగంలో అడ్లూరి సాహితికి 1000కి 976 మార్కులు, చెన్నశివానికి 1000కి 961, యంపిసి విభాగంలో జావేద్‌రెడ్డి1000కి 891మార్కులు ,తేజావతుమంజులకు 1000కి 895, షేక్‌సినియామీర్‌కు 1000కి 891,సిఇసి విభాగంలోవైష్ణవ్ చింకు1000కి 877మార్కులు సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ .ప్రిన్సిపాల్, డిగ్రికళాశాల ప్రిన్సిపాల్ వై క్రిష్ణ ప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.

## బొడ్రాయి పున:ప్రతిష్ఠ ఖర్చు నేనే భరిస్తా

**-వీరన్నను అభినందించిన భక్తులు**



*కురవి, మే9, (ప్రభాతవార్త)*

మండలకేంద్రంలో బొడ్రాయి పునప్రతిష్ఠ వేడుకలను పురస్కరించుకొని అయ్యే ఖర్చు అంతా తానే భరిస్తానని ముందుకొచ్చిన కురవి గ్రామానికి చెందిన బుక్క వీరన్నను దేవాలయ మాజీ చైర్మన్ సామిశెట్టి శ్రీనివాస్‌తోపాటు స్థానిక నాయకులు మండలకేంద్రంలోని వీరభద్రస్వామి దేవాలయ ఆవరణలో మంగళవారం అభినందించారు.

## అంధత్వ నివారణకే కంటివెలుగు

*మరిపెడ, మే9, (ప్రభాతవార్త)*



తెలంగాణ ప్రభుత్వం అంధత్వ నివారణ కొరకే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేస్తుందని ఎంపిపి అరుణరాంబాబు, జెడ్పీటిసి తేజావత్ శారదరవీందర్‌లు అన్నారు. మంగళ వారం మండలంలోని సోమ్లతండా, బాల్యాతండాలలో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో ఆలోచించి రాష్ట్రంలో 18సంవత్సరాలు పైబడి ఉన్న ప్రతి ఒక్కరు కంటిచూపుతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు స్వాతికాలునాయక్, భూక్య కృష్ణ, ఎంపిటిసి సభ్యులు నారాయణ, ఏఎన్ఎంలు, ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఎంజెపి ట్రైబల్ వెల్ఫేర్ పరీక్ష

*మహబూబాబాద్, మే9, (ప్రభాతవార్త)*

నేడు ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ఈఐఎస్ బ్యాక్‌లాక్ ప్రవేశ పరీక్ష జరుగనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు మంగళవారం పెర్కొన్నారు. ఈ పరీక్షలో 2187మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి వెళ్లాలని, ఎలాంటి నిషేధిత వస్తువులు తీసుకెళ్లరాదని సూచించారు. పరీక్ష సెంటర్ వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని, సమీప సెంటర్‌లో జీరాక్స్ సెంటర్‌లు మూసి వేయాలని తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్,మోడల్ కళాశాలల్లో అధిక ఉత్తీర్ణత శాతం

నెల్లికుదురు, మే 9, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియేట్ ద్వితీయ, మొదటి సంవత్సరం ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,మోడల్ కళాశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించినట్లు అయా కళాశాల ప్రిన్సిపాల్లు పొక్కుల సదానందం, డాక్టర్ కె, శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్లు పొక్కుల సదానందం మాట్లాడుతూ....కళాశాలలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థినీ, విద్యార్థులు 66.2 %, ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థినీ, విద్యార్థులు 91.2 %, ఒకేషల్ మొదటి సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు 84%, ఒకేషల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు 92.4 %తో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.అదే విదంగా మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ.... కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు 80 %, ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు 97.47 % ఉత్తీర్ణ సాధించినట్లు తెలిపారు.అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అయా కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం అభినందించారు.

### పిఎం శ్రీ

### స్కీంలో మోడల్ స్కూల్ ఎంపిక :

2023..24 విద్యాసంవత్సరం నుండి వరుసగా ఐదు సంవత్సరాల పాటు మోడల్ స్కూల్‌లోని అన్ని వసతును అభివృద్ధి చేయడానికి పిఎం శ్రీ స్కీంలో నెల్లికుదురు మోడల్ స్కూల్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకులతో మాట్లాడుతూ....ప్రతి సంవత్సరానికి రూ.40లక్షల చొప్పున ఐదు సంవత్సరాలకు రూ.2కోట్లతో పాఠశాలలో అదునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తరగతుల నిర్వాహణ వంటి అనేక సౌకర్యాలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. తమ కళాశాల ఈ స్కీంలో ఎంపిక కావడంపట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ఇనుగుర్తిలో.........

ఇనుగుర్తి : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలల్లో విద్యార్థినీలు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ లలిత తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....ద్వితీయ సంవత్సరం సిఈసిలో మాదూరి 963 మార్కులు, ఎచ్ఈసిలో నవ్య 923 మార్కులు మొదటి సంవత్సరంలో సిఈసిలో ప్రవంతి 481 మార్కులు, ఎచ్ఈసిలో అశ్విణి 384 అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపాల్,అద్యాపక బృందం అభినందించారు.

# తొర్రూరు వార్త

## దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి

నర్సింహులపేట, మే 9, ప్రభాతవార్త

ఇటీవల మండలంలో కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలని టిడిపి మండల అధ్యక్షులు గడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.....మండలంలోని వివిద గ్రామాల్లో వరితోపాటు పాటు పలు వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయన్నారు. వెంటనే అధికారులు సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ.20వేల చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, వెంకన్న, కృష్ణ, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభయహస్తం డబ్బులు చెల్లించాలని ర్యాలీ

నెల్లికుదురు, మే 9, ప్రభాతవార్త

అభయహస్తం డబ్బులు చెల్లించాలని కోరుతూ మంగళవారం మండల




కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఏపిఎంకు విఓఏలు వినతి పత్రం అందచేసి, వెలుగు కార్యాలయం నుండి భస్టాండ్ అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ....2013 సంవత్సరంలో అభయహస్తం,స్వహలంబన,జనశ్రీ, అమ్ ఆద్మీ వంటి పేర్లతో ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులతో డబ్బులు కటించుకుని, గడువు ముగిసినప్పటికీ తిరిగి మహిళా సంఘ సభ్యులకు చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యంనకు నిదర్శనం అన్నారు. తక్షణమే సంఘాల సభ్యులకు డబ్బులు చెల్లించాలన్నారు. మహిళా సంఘ సభ్యులు ప్రమాద బీమా, ఆరోగ్య బీమా,ఇన్సు రెన్సు వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం విఓఏలు మాట్లాడుతూ...తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఓఏలు, గ్రామీణ మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అందని వరిధాన్యం చెల్లింపులు

నెల్లికుదురు, మే 9, ప్రభాతవార్త



దాదాపు పదిరోజులు కావస్తున్న ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించిన డబ్బులు పడటం లేదని మండల కేంద్రానికి రైతు బత్తిని మల్లయ్యతోపాటు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ...ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించిన దాన్యానికి 2,3రోజుల్లోనే వారివారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తుందని ప్రచారం చేసుకుంటుంది తప్పా, అచరణలో మాత్రం జరుగటం లేదన్నారు. తాను ఏప్రిల్ 28న కాంట పెట్టినప్పటికి నేటికి తమక ధాన్యం చెల్లింపులు అందలేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కాంటాలు పెట్టిన 2,3రోజుల్లోనే చెల్లింపులు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కార్యదర్శులను బెదిరించడం సరికాదు

తొర్రూరు రూరల్, మే 9, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత 12రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించకపోగా వారిని విదుల్లో చేరాలని లేనిపక్షంలో విదుల నుండి తొలగిస్తామని ప్రభుత్వం అనడం సరైందికాదని సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథ ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు సేవలందిస్తున్న కార్యదర్శులను నిబంధనల ప్రకారం ఎందుకు పూర్తిస్థాయి ఉద్యోగులుగా గుర్తించలేదని ఆయన ప్రశ్నించారు. జూనియర్‌పంచాయతీ కార్యదర్శులకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంజంపల్లి వీరన్న, రాజేశ్వర్‌రెడ్డి, చింత నవీన్, సగ్గం యాకయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బందికి అండగా ఉంటాం

రామగిరి - ప్రభావార్త

సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా నిలుస్తామని టిబిజికెఎస్ ఉపాధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య అన్నారు. మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో సెకూ్యరిటీ సిబ్బంది ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి ఏలాంటి సమస్యలు వచ్చినను వారి వెన్నంటి టిబిజికెఎస్ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ సిబ్బంది ప్రధాన డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకెలుతామన్నారు.

## జిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నర్సింహులపేట, మే 9, ప్రభాతవార్త

జిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ధర్మ సమాజ్‌పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు రాపాక సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జిపి సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం ప్రకటించిన అనంతరం మాట్లాడుతూ...కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటుందన్నారు.సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించి అర్హతలు ఉన్నవారికి పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలపాక వెంకన్న, బద్రీనాద్, ఉపేందర్, వినోద్, వెంకన్న యూనియన్ సభ్యులు రమేష్, సోమయ్య,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర సంచులను ప్రోత్సహించాలి

తొర్రూరు రూరల్, మే9, ప్రభాతవార్త

ప్లాస్టిక్‌పై సమరం సాగిస్తూ సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను నిషేదించాలని కమీషనర్ కుమార్ తెలిపారు. మండలవారం నిషేదిక ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించి రూ.3వేల జరిమానా విదించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ ఉత్తర్వుల ప్రకారం 120మైక్రాన్స్ కన్న తక్కువ మందంగల ప్లాస్టిక్ కవర్లు, బ్యాగ్‌లు, గ్లాసులు, ప్లేట్లు వాడినా, నిలువచేసినా రవాణా చేసిన వెయ్యి నుండి 25వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. దుకాణదారులు తడిపొడి చెత్తను వేరుచేసి తమ సొంత డబ్బాలను దుకాణం ముందు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణాలకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందజేయాలన్నారు. నియమాలకు ఉల్లంగించిన వారికి జరిమానాలు విదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిల్‌కలెక్టర్ వెంకట్రాంనర్సయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కోనరావుపేట,ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ సాధించారు.ఎంపీసీలో దువ్వా మనోజ్ఞ 971-1000 మార్కులు, బైపీసీలో లోంకటి రాగిణి 948-1000 మార్కులు, సీఈసీలో షెక్ కర్మిషా 884-1000, హెచ్ఈసీలో కాసర్ల రమేష్ 613-1000లు మార్కులు సాధించారు. ఎంపీసీ, బైపీసీలో వంద శాతం విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించగా, సీఈసీలో 87 శాతం, హెచ్ఈసీలో 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్‌తో పాటు ఆధ్యాపక బృందం అభినందించారు.

## కార్మికశాఖ ఆధ్వర్యంలో విజయవంతమైన ఆరోగ్య శిబిరం

మంథని - ప్రభావార్త



మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కార్మికశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల కోసం ప్రత్యేకంగా వైద్యశిబిరం ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. లేబర్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కార్మికశాఖ నుండి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఈ ఉచితవైద్య శిబిరంలో అనేక మంది కార్మికులు వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి హేమలత, భవననిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరి స్వామి, జూనియర్ అసిస్టెంట్ నరేష్, సిఐటీయూ జిల్లా ఇంఛార్జీ తిరుపతితో పాటు పలువురు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దొంగను పట్టిన పోలీసులకు పారితోషికం

**గూడూరు, మే 9, ప్రభాతవార్త**

వరస దొంగతనాలతో మండల ప్రజలను కలవరపెట్టిన పగటిదొంగను పట్టుకున్న పోలీసులకు అభినందనలతో పాటు ఎఎస్పి చేతుల మీదుగా నగదు పారితోషికాన్ని కూడా అందజేసారు. ఇటీవలి కొన్ని మాసాలుగా పగటి వేళల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు పాల్పడిన దొంగను ఈనెల 8న గూడూరు పోలీసులు అరెస్టు చేసిన విశయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇందుకు కృషి చేసిన ఎస్‌ఐలను, సిబ్బందిని అభినందించిన అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఈ పారితోషికాలను అందజేసారు. రెండు మాసాల క్రితం తొలుత గూడూరులో ఆ తర్వాత మరో రెండు గ్రామాల్లో ఈ చోరీ సంఘటనలు చోటు చేసుకున్నాయి. గూడూరు మండల కేంద్రంలో జరిగన చోరీల తర్వాత కొంత అప్రమత్తమైన పోలీసులు గస్తీ పెంచడంతో పాటు గ్రామాలలో ప్రజలను కూడా దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామగ్రామాన మైకుల ద్వారా ప్రచారం చేపట్టారు. దీని తర్వాత మళ్లీ బొల్లెపెల్లిలో ఈనెల 3న మిట్ట మధ్యాహ్నం ఐదుగురి ఇళ్ల తాళాలను కోసి వేసి బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు ఎత్తుకెళ్లడంతో చోరీల వ్యవహారం పోలీసులకు సవాల్‌గా మారింది. ద ొ ం గ ే ల న ు పట్టుకోవడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు దర్యాప్తులో వేగాన్ని పెంచారు. సిసి కెమెరాల ద్వారా దొరికిన ఆధారాలు, చోరీలకు పాల్పడుతున్నప్పుడు



స్థానికులు గుర్తించి తెలిపిన ఆనవాళ్లు పోలీసుల దర్యాప్తుకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. వీటి ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకొని దొంగను పట్టుకోగలిగారు. త్వరితగతిన దొంగను పట్టుకొని దొంగతనాల పట్ల మండల ప్రజల్లో పెరుగుతున్న ఆందోళనను నివారించగలిగారు. దొంగను అరెస్టు చేసి అతని వద్ద ఉన్న చోరీ సొత్తును రికవరీ చేసారు. ఇందుకు కృషి చేసిన ఎస్‌ఐలు రాణాప్రతాప్, దిలీప్, కానిస్టేబుళ్లు బి.అయిలయ్య, ఎం.రవి, డి.అనిల్, బి.మంగీలాల్, ఐటి కోర్ పిసిలు సుమన్, నాగరాజులకు ఎఎస్పీ చెన్నయ్య చేతుల మీదుగా నగదు పారితోషికాలు అందజేసారు. డిఎస్పీ రమణబాబు, సిఐ యాసిన్

## ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ సాధించిన వర్షిత నందు

**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 09:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ మొదటి సందత్సరం పరీక్షా ఫలితాల్లో హసన్‌పర్తి 66వ డివిజన్‌కు చెందిన ఎలుకరాజు వర్షిత నందు ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు 466 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకును సాదించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ సుధీర్ బాబు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకును సాధించిన వర్షిత నందు చరువుకున్న పాఠశాల సెయింట్ మేరీస్ హై స్కూల్ యాజమాన్యం తిరుమలేశ్వర్ రెడ్డి కల్పనా రెడ్డి నారాయణరెడ్డి సదానందం వెంకటేశ్వర్లు తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఇదే పట్టుదలతో రాబోవు రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి ఐఐటిలో స్థానం సాధించాలని వారు అశీర్వదించారు.

## సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో కార్యదర్శులకు మద్దతు



**కాటారం, మే 9, ప్రభాతవార్త**

కాటారం మండల సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు, ఓపిఎస్‌ల సమ్మెకు మద్ధతు ప్రకటించినట్లు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తెప్పెల దేవేందర్ రెడ్డి తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద వంటావారుప కార్యక్రమం నిర్వహించి వారిక సంఘీభావం తెలియజేశారు. వెంటనే వారిని క్రమబద్ధీకరించి వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సర్పంచ్‌లు బాంపెల్లి సంధ్య-సురేందర్, అంగజాల అశోక్ కుమార్, ఫోరోజ్‌ఖాన్(బాబా), కోడి రవి కుమార్, మాదరి అనూష-రాజు, దోమ రాహూల్ రెడ్డి, జంగిలి నరేష్, రమాదేవి-నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఆకుల భారతికి నివాళ్లు

**రాయపర్తి, మే 9, ప్రభాతవార్త**

రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల భారతి గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూశారు. రాయపర్తిలోని వారి నివాసంలో ఆకుల భారతి ప్రార్ధీవ దేహానికి బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేంద్రరావు, గ్రామ సర్పంచ్ గారే నర్సయ్యలు పూలమాల వేసి నివాళ్లర్పించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**చందుర్తి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండలం మానాల పరిధిలోని బడి తండాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య సర్పంచ్ మోహన్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి వైద్య సిబ్బంది గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల గురించి అవుట్ పేషెంట్స్, ఇన్ పేషెంట్ ్స ల రిజిస్టర్‌లో సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించేలా మంత్రి ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ ఛైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, విడిసి ఛైర్మన్ గోపాడి రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాందాస్, ఎంఎల్‌హెచ్‌పి పావని, దివ్యవాణి, ఏఎన్‌ఎం కృష్ణవేణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## చెన్నమనేని రాజేశ్వర్‌రావుకు ఘన నివాళులు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలోని మల్లారం నంది కమాన్ చౌరస్తా వద్ద దివంగత తెలంగాణ రైతాంగ పోరాట నేత చెన్నమనేని రాజేశ్వర్‌రావు వర్ధంతి సందర్భంగా బిఆర్‌ఎస్ రూరల్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి ఆధ్వర్యంలో రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఏష వాణి తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చర్మన్ గడ్డం హన్మాండ్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలమ బాల్‌రెడ్డి, సర్పంచులు సుమన్, తిరుపతి, వేణు, ఎంపీటీసీ తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ దేవరాజం, బిఆర్‌ఎస్ మండల నాయకులు పిట్టల వెంకటేశం, అంజనీకుమార్, రవీందర్‌రెడ్డి, విష్ణు, బిఆర్‌స్ యూత్ నాయకులు ప్రవీణ్, ఎడపెల్లి మహేష్, స్వామి, అరుణ్, సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఇంటర్వ్యూ

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ మున్సి పల్ కార్యా లయంలో ఈఆర్ ఎస్ డిసేబుల్ వెల్ఫేర్ కార్పోరేషన్ రుణాల కొరకై దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో 15 మంది ఆన్‌లైన్‌లో అప్లయ్ చేయగా 11 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ అన్వేష్, సిడిపివో వేములవాడ, మున్సి పల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారమందించాలి



**గంగారం, మే 9, ప్రభాతవార్త**

అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం వెంటనే పంట నష్టపరిహారం చెల్లించాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకుడు బూర్క వెంకటయ్య డిమాండ్ చేసారు. ఈమేరకు మంగళవారం గంగారం మండల కేం ద్రంలో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మండలంలోని మడగూడ, పందెం, కొడిశలమిట్ట, కాటినాగారం, గంగారం, పుట్టలభూపతి గ్రామాలలో పంటలు దెబ్బతిన్నాయన్నారు. దెబ్బతిన్న పంటలకు ఎకరాన రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. కొనుగోలు కేం ద్రాల్లో తడిచిన ధాన్యాన్ని, మక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయకుంటే వ్యాపారులు రైతులను మోసం చేసే అవకాశముందన్నారు. నష్టపోయిన మక్కకు ఎకరాన రూ.20వేలు, పత్తికి రూ.40వేలు, మిర్చికి రూ.50వేలు, పండ్ల తోటలకు రూ.75వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. గంగారం మండలంలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం విచారకరమన్నారు. పంటనష్టపోయిన రైతులకు సమగ్ర పంటలబీమాను కూడా వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసం జగ్గారావు, గుజ్జు దేవేందర్, వజ్జ సమ్మక్క, పుల్లన్న, మదుకర్, శ్యాంసుందర్, జన్నయ్య, పోతక్క, కవిత, రమ, నరసయ్య, సాబరాజు, రాంచంద్రయ్య, బుచ్చిరాములు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ముందంజ

**గూడూరు, మే 9, ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు మండల టాపర్ల్లగా నిలిచారు. జూనియర్ కళాశాలే పరీక్షా కేంద్రంగా జరిగన పరీక్షలకు మండలంలోని ఒక ప్రైవేటు కళాశాలతో పాటు మొత్తం నాలుగు కళాశాలల విద్యార్థులు యాజరయ్యారు. కాగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించి ప్రథమ సంవత్స రంలో 69కి గాను 65 మంది, ద్వితీయ సంవత్స రంలో 76 మందికి 67 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఇంచార్జి ప్రిన్సిసాల్ సుమన్ తెలిపారు. ఇందులో బాషబోయిన ధరణి, కొడుపుగంటి సాయి, భూక్య శ్రీరాం, పెనుగొండ నాగరాజు, ఎండి సమీర, జలగం మేఘన ద్వితీయ సంవత్స రంలో ఉత్తమ మార్కులతో టాపర్లుగా నిలిచారు. ఇదిలా ఉండగా దామరవంచ గిరిజన బాలుర గురుకుల కళాశాల నుండి ప్రథమ సంవత్స రంలో 62 మందికి 62 మంది, ద్వితీయ సంవత్స రంలో 45కు 43 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సి పాల్ ముత్తయ్య తెలిపారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకుల కళాశాల నుండి ప్రథమ సంవత్సరం 52 మందికి 49 మంది ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్స రంలో 13కు 13 మంది ఉతీ్తర్ణులైనట్లు ఇంచార్జి ఎస్‌ఓ మమత తెలిపారు.

## గంగారం కస్తూర్బా బాలికల ప్రతిభ

**గంగారం, మే 9, ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి గంగారం కస్తూర్బా గురుకుల కళాశాల బాలికలు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కళాశాల నుండి మొన్నటి వార్షిక పరీక్షలకు ప్రథమ, ద్వితీయ సంవత్స రాలకు గాను 66 మంది హాజరు కాగా మంగళవారం వెలువడిన ఫలితాల్లో అందరు ఉత్తీర్ణులైనట్లు ప్రత్యేకాధికారి వంక సుజాత తెలిపారు. ఇందులో ప్రథమ సంవత్స రంలో 9 మంది, ద్వితీయ సంవత్స రంలో 8 మంది టాపర్లుగా నిలిచినట్లు ఆమె తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



## మంత్రి దయాకర్‌రావు

**తొర్రూరు రూరల్, మే9, ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం తొర్రూరు పట్టణంలో జరిగిన బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ.. బిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరు పరిశీలించుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో తొర్రూరు పట్టణం ఎలా ఉండేది.. ఇప్పుడు ఏలా ఉందో బెరిజు వేసుకోవాలన్నారు. రెవెన్యూ డివిజన్‌గా, మున్సిపల్ కేంద్రంగా ఉన్నతీకరించిన తర్వాత రూ.152కోట్లతో 5ఏళ్లలో ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధిచేశామన్నారు. తొర్రూరులో అత్యధికంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేశామని, 726కు గాను 412గృహాలు పూర్తి అయ్యాయని రెండురోజుల్లో వార్డుల వారిగా పారదర్శకంగా పార్టీలతో ప్రమేయం లేకుండా డ్రా పద్ధతిన లబ్ధిదారుల ఎంపిక జరుగాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలు ఉన్నవారికి రెండు దశలుగా గృహనిర్మాణానికి రూ.3లక్షల చొప్పున మంజూరు చేస్తామని తెలిపారు. దళితబంధు కింద గతంలోనే 500మందికి ఇచ్చామని, మరో 500మంది ఎంపిక వెంటనే చెపట్టాలన్నారు. అలాగే 10వేల మంది మహిళల ఉపాధి కోసం కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ ప్రారంభించామన్నారు. పదొవ తరగతి పూర్తిచేసిన వారికి వరంగల్ టెక్స్‌టైల్‌పార్క్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో ప్రతి వార్డులో 50మంది మహిళలను ఎంపిక చేయాలని, ఇందులో పదొవ తరగతి పూర్తి చేసిన వారు విడిగా 25మంది ఉండాలని వార్డు ఇంచార్జ్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి ఉషాదయాకర్‌రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులు నెలాఖరులోగా పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, మే9, ప్రభాతవార్త**

మన ఊరు.. మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి పనులు నెలాఖరులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశమందిరంలో మాట్లాడుతూ.. వేసవి కాలం ముగియకముందే పనులు వేగవంతంగా చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఆసక్తిచూపని ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని, వీలుకాని పక్షంలో ఇతర స్కూల్స్‌కు అవకాశం ఇవ్వాలన్నారు. నెలాఖరులోగా సివిల్‌వర్క్స్, ఉపాధిహామి పథకం కింద చేపట్టే పనులు



పూర్తిచేయాలన్నారు. పెయింటింగ్ పనులు పూర్తిచేయాలని, డ్యూయల్‌డెస్క్‌లు, గ్రీన్‌చాక్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యాసంవత్సరం మొదలయ్యేలోగా అన్ని పనులు పూర్తిచేసి అందించాలన్నారు. ఈ సమీక్షలో జెడ్పీసీఈవో రమాదేవి, డిఆర్‌డిఓ సన్యాసయ్య, డిఈవో రామారావు, ఇంజనీరింగ్ అధికారులు తానేశ్వర్, సురేష్, హేమలత, మండల ప్రత్యేక అధికారులు సూర్యనారాయణ, వెంకటరెడ్డి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కార్యదర్శులను తగ్గాలంటున్న ప్రభుత్వం

### ఇచ్చిన హామిని అమలు చేయాలంటున్న కార్యదర్శులు

### ఉద్యోగాల నుండి తొలగిస్తామని హెచ్చరికలు

### ఉద్యోగ భద్రత కల్పించేవరకు సమ్మె కొనసాగింపు

### ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న ప్రతిపక్షాలు




**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త**

ప్రభుత్వం 2019లో ప్రతి గ్రామానికి పంచాయతీ కార్యదర్శిని ఔట్‌సోర్సింగ్ ద్వారా నియామకాలు చేపట్టగా ఆ సమయంలో మూడు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత పూర్తిస్థాయి ఉద్యోగులుగా నియామకాలు ఉద్యోగుల విదానం బట్టి చేపడుతామని హామి ఇచ్చిందని గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు తెలిపారు. అయితే నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ ప్రభుత్వ పూర్తిస్థాయి ఉద్యోగులుగా నియమించకుండా అదేవిధంగా అనేక సమస్యలు ఉన్నాయని ఏ ఒక్క సమస్యను పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యంగా ఉండడంతోనే గత 12రోజుల నుండి పంచాయతీ జూనియర్ కార్యదర్శులు హక్కులను సాదించుకోవడం కోసం సమ్మె కొనసాగింపు జరుగుతుందని తెలిపారు. అయితే గత రెండు రోజుల క్రితం ప్రభుత్వ అధికారులు సమ్మె విరమింపచేయకుంటే ఉద్యోగాల నుండి తొలగిస్తామని నోటీసులు ఇవ్వడం బాధాకరం అని మేము పెద్ద కోరికలు కోరడం లేదని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామిని అమలు చేయాలని కోరడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగం నుండి తొలగించినా సరే మా సమ్మెను ఇలాగే కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని తెలిపారు. ఈ క్రమంలోనే జూనియర్‌పంచాయతీ కార్యదర్శుల సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారికి నోటీసులు ఇచ్చి సమ్మె విరమింపచేయాలని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని ప్రతిపక్ష పార్టీల నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఒక పక్క ప్రభుత్వ పెద్దలు సమ్మెను విరమింపచేసుకొని సమస్యను పరిష్కరించుకోవాలని గతంలోనే జూనియర్ కార్యదర్శులకు ప్రభుత్వం షరతులతో కూడిన ఒప్పందం ద్వారా విదుల్లోకి తీసుకోవడం జరిగిందని చెపుతున్నప్పటికీ ప్రభుత్వ పెద్దలు చెప్పేదంతా అబ్బద్దం అంటూ విదుల్లో చేరే ముందు మాకు అనేక వాగ్ధానాలు ఇచ్చి ఔట్‌సోర్సింగ్ ద్వారా నియామకాలు చేపట్టి మూడు సంవత్సరాల తర్వాత ఆలోచన చేస్తామని చెప్పడం జరిగిందని కార్యదర్శులు అంటున్నారు. ప్రభుత్వం, పంచాయతీ జూనియర్ కార్యదర్శులు ఎవరికి వారే మొండిగా వ్యవహరించడంతో సమస్య పరిష్కారం ఎప్పటివరకు అవుతుందో వేచి చూడాల్సిందే. కాగా మంగళవారం సాయంత్రం కొంతమంది కార్యదర్శులు విదుల్లో చేరినట్లు సంబందిత శాఖ అధికారులు తెలిపారు.

# ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో ములుగు జిల్లా ఫస్ట్

### ఆనందం వ్యక్తం చేసిన కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

### కలెక్టర్ భవనం ప్రారంభానికి కేసిఆర్, కేటిఆర్ రాక

### ముమ్మరంగా ములుగు జిల్లాలో పలు అభివృద్ధి పనులు



**ములుగు, మే 9, ప్రభాతవార్త :**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలువడం పట్ల జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ సమావేశం హాలులో కలెక్టర్ మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 85 శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో టాప్ లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు 100 శాతం మార్కులు విజయం సాధించారని తెలిపారు. జిల్లాలో మొత్తం ఇంటర్మీడియట్ కళాశాల వారిగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. మంగపేట జూనియర్ కళాశాల విద్యార్థి 982 మార్కులు సాధించి మొదటి సా ్థనంలో నిలిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు డిఐఏఓ వెంకటేశ్వర్లను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులను, తల్లిదండ్రుల కృషి వల్ల ఉత్తమ ఫలితాలు సాధించ ామని వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిలా ్ల కలెక్టర్ సమీకృత భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మాత్యులు కేటిఆర్ జిలా ్లకు రానున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో సెల్ ఫోన్ టవర్ ఏర్పాట్ల కోసం భూమి కేటాయించామని సెల్ ఫోన్ టవర్ ఏర్పాట్లు చేయనున్నట్లు అత్యవసర పరిస్థితుల్లో బూస్టర్ టవర్ వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. బండారుపల్లి శివారులో మినీ స్టేడియం ప్రక్కన గిరిజన మహిళా డిగ్రీ కళాశాల కోసం 10 ఎకరాల భూమిని గుర్తించామన్నారు. అదే ఏరియాలో ప్రాంతీయ రవాణా కార్యాలయం, కార్మిక భవనం, సేవాలాల్ భవనం నిర్మాణం చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 125 పాఠశాలలకు గాను 106 పనులు పూర్తి చేశామని, మిగతా పనులు ఈ నెల చివరికల్లా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గిరిజన సహకారం సంస్థ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు, పూసూర్, జాకారం, వెంకటాపూర్, ముప్పనపల్లి ఏరియాలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, పీఆర్ ద్వారా మంజూరైన రోడ్డు పనులు చేయనున్నట్లు తెలిపారు. బస్సు డిపోకు ప్రతిపాదనలు పంపించినట్లు త్వరలో ములుగు కలెక్టర్ కార్యాలయం ముందు మూడున్నర ఎకరాల్లో మోడల్ బస్టాండ్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మేడారం జాతరలో ఇంకా మూడు నీళ్ల ట్యాంకులు కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన మేడారం లో పనులు ప్రారంభించబోతున్నామని అన్నారు. ప్రతి మంగళవారం మహిళల ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, త్వరలో ప్రతిమ హాస్పిటల్ వారిచే క్యాన్సర్ పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగపేట లో రెవెన్యూ గెస్ట్ హౌస్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని, జిల్లా కేంద్రంలో రేడియాలజీ ల్యాబ్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో లిటిల్ ఫ్లవర్ హైస్కూలు ప్రక్కన ప్రాంతీయ రవాణా కార్యాలయం ప్రారంభించామని తెలిపారు. ఈ సమావేశంలో డిఐఏఓ వెంకటేశ్వరు ్లు, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండీ. రఫీక్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్య మహిళ సేవలు

# సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**దంతాలపల్లి, మే 9, ప్రభాతవార్త**

మహిళలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ పథకం సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. మంగళవారం దంతాలపల్లి పిహెచ్‌సిలో ఆరోగ్య మహిళ కార్యక్రమ నిర్వహణ తీరును కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబానికి పెద్ద ఆసరాగా ఉంటారని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. వైద్యాధికారులు పరీక్షించి టెస్టులు రాసిన యెడల తప్పనిసరిగా చేయించుకోవాలని, క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. వైద్యాధికారులు ఆరోగ్య మహిళ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వెంకటేశ్వరరెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రాము, సర్పంచ్ సుస్మిత, వైద్యులు చైతన్య, స్పందన, సిహెచ్‌వో బాలాజి, తాహశీల్దారు శివానంద్, ఎంపిడివో విజయలక్ష్మి, రమణ, సుజాత, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

